

ఓటు యంత్రాలపై అవగాహన

నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలో తహసీల్దార్ ఓటు వేసే యంత్రాలపై ప్రజలకు శనివారం కిష్టీ నాయక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేసే యంత్రాలలో మనము ఏ గుర్తుకు వేసిన ఓటు ఆ గుర్తు వీవీ ప్యాట్లలో మనకు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఒక గుర్తుకు ఓటేస్తే ఇంకొక గుర్తు కు ఓటు పడే అవకాశం ఉందన్నారు. ప్రజలలో అపోహ ఉందని అన్నారు ఓటు వేసే వ్యక్తి తను ఏ గుర్తుకు ఓటు వేస్తున్నారో తెలుసుకునే అవకాశం వీవీ పేటలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్ కిరణ్ కుమార్ ఆర్యులు ప్రవీణ్ కుమార్ సాదిక్ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | సెప్టెంబర్ 17, 2023 | www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని చోక్కంపేట్ గ్రామానికి చెందిన ఎరుకలి రామయ్య(70) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిపారు. ఆయన స్పందించి మృతికి సంతాపం తెలిపి, ఆర్థిక సాయన్ని ప్రకటించారు. అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంచాల కృష్ణయ్య, ఉప సర్పంచ్ నిలమ్మ, గ్రామ కో ఆప్షన్ అజీమోద్దీన్, వార్డ్ మెంబర్ మంచాల జ్యోతి, పార్టీ గ్రామ అధ్యక్షులు యాదగిరి, మండల్ అధ్యక్షులు నరిగే యాదయ్య, యుత్ వింగ్ అధ్యక్షులు బోయ రాజు, మంచాల రాజు, చెన్నయ్య, రామకృష్ణ, కృష్ణయ్య, శంకర్, సురేష్, కృష్ణ, శ్రీకాంత్, రమేష్, పవన్, బిమయ్య పోతుల లక్ష్మయ్య హన్మంతు పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు చెంతకు కృష్ణా జలాలు

- గత పాలకుల వైఫల్యమే పాలమూరు వెనుకబాటు
- తెలంగాణ సీఎం కే చంద్రశేఖర రావు
- మంత్రులు, ఎమ్మెల్యేలు





నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ సిద్ధించిన నాడు నా మనసు ఎంత పులకరించిపోయిందో .. ఈ రోజు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా కృష్ణమ్మ జలాలు పైకి ఉబికి పడుతుంటే నా మనసు అంతే పులకరించిపోయింది ,- రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు రావలసిన నీటి వాట ఎంత ఉందో తేల్చాలని కేంద్రానికి ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో 20 లక్షల ఎకరాలకు సాగు నీరు అందాలి - రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు సెప్టెంబర్ 16 సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లోని నార్లపూర్ వద్ద పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల మొదటి మోటారు ను ముఖ్యమంత్రి కంప్యూటర్ మీట నొక్కి ప్రారంభించారు. అనం తరం పక్కనే ఇంటేక్ వద్ద జలసం దర్శన మంత్రో చ్చారణ తో కృష్ణమ్మ పూజలు నిర్వహించి జలాశయంలో పూలు వదిలారు. అనంతరం సింగోటం చౌరస్తాలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లా డారు. ఒకప్పుడు పాలమూరు జిల్లా అంటే హైదరాబాద్ లో అడ్డ మీది కూలీలు గా పిలిచేవారని నేడు ఇదే పాలమూరు లో పక్క రాష్ట్రాల నుండి వ్యవసాయ కూలీలుగా బతకడానికి వస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే పాలమూరు జిల్లా ను కృష్ణా జలాలతో సస్యశ్యామలం చేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ రోజు మాట నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, కార్మిక శాఖ మంత్రి మల్లా రెడ్డి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, బి. ా. ా. ా. పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ కేశవరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, నీటి పారుదల శాఖ కార్యదర్శి రజత్ కుమార్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి స్మితా సభర్వాల్, కొల్లాపూర్ శాసన సభ్యులు బీరమ్ హర్షవర్ధన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అచ్చంపేట శాసన సభ్యులు గువ్వల బాలరాజు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, నాగర్ కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు, మహబూబ్ నగర్ ఎంపి మన్నే శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు జైపాల్ యాదవ్, జడ్చర్ల శాసన సభ్యులు డా. లక్ష్మ రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు ఆలా వేంకటేశ్వర రెడ్డి, అలంపూర్ శాసన సభ్యులు డా. వి.యం. అబ్రహం, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, నారాయణ పేట శాసన సభ్యులు ఎస్. రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బాల్క సుమన్, నాగర్ కర్నూల్ జడ్పి చైర్మన్ శాంతి కుమారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రెటరీ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ కుమార్ దీపక్, డి.సి.సి.బి. డైరెక్టర్ జక్కా రఘునందన్, తదితరులు పాల్గొన్నారు.


కేసీఆర్ పాలమూరులో పాదం మోపిన తర్వాతే పచ్చదనం



వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలమూరులో పాదం మోపిన తర్వాతే ఈ ప్రాంతం పచ్చబడింది అన్నారు పాలమూరు ప్రాజెక్టు తన చేతుల మీదుగా ప్రారంభిం చడం దేశ చరిత్రలో నిలి చారన్నారు దేశంలో కృష్ణానది ప్రాజెక్టు 1948లో నిర్మించడానికి 15 సంవత్సరాలు పట్టిందని కేవలం 9 లక్షల ఎకరాలకే సాగునీరు అందించే ప్రాజెక్టుగా ఉండేది అన్నారు నేడు కేసీఆర్ తలపెట్టిన ప్రాజెక్టు పాలమూరు రంగారెడ్డి 2016లో మొదలుపెట్టి శిర వేగంగా ప్రాజెక్టును పూర్తిచేసి నేడు పాలమూరు ప్రజలకు అందించారన్నారు

వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

తెలంగాణ అన్ని రంగాలలో ముందుకు సాగుతోంది



కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

నేడు తెలంగాణ అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వారన్నారు .తెలంగాణ జాతిపిత కారణజన్ముడు కెసిఆర్ అన్నారు గతంలో కొల్లాపూర్ అంటే కోన్ పుస్తె కొల్లాపూర్ గా ఉండేదని కేసీఆర్‌కే సారుధ్యంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక కొల్లాపూర్ ప్రాంతాన్ని అన్ని రంగాలలో ముందుకు సాగుతుందన్నారు. నియోజకవర్గంలోని రోడ్లు బ్రిడ్జిలు కేసీఆర్ ఆశీర్వాదంతో ముందుకు సాగుతుందన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గం లోని కొన్ని సమస్యలను ఆయన కోరారు

ఎన్ని అడ్డంకులు వచ్చినా అధిగమించి కృష్ణా నీరు తెచ్చుకుంటున్నాం



ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు జిల్లా కరువు జిల్లా గా ఉండేదని సాగుకు తాగుకు నీరు కూడా లేనప్పుడు నాటి ముఖ్య మంత్రులు పట్టించుకో లేదన్నారు కృష్ణ తుంగభద్ర నదులు ఉన్న నది ఒడ్డున తాగనీకి నీరు ఉండేది కాదన్నారు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న కెసిఆర్ తన పట్టుదలతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎన్ని అడ్డంకులు వచ్చినా అధిగమించి కృష్ణా జిల్లాలోని తెచ్చుకుంటున్నామన్నారు దేశంలోని రాష్ట్రాలు ప్రపంచ దేశాలు తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నాయన్నారు

ఎక్సైజ్ శాఖ శ్రీనివాస్ గౌడ్

ముగిసిన బాలోత్సవం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

పిల్లల కేరింతలు, ఆనందాలు, ఆటలు, పాటలు, నృత్యాలు, మట్టి బొమ్మల తో సాగిన రెండు రోజుల పిల్లలమర్రి బాలోత్సవం విజయవంతంగా ముగిసిందని పిల్లలమర్రి బాలోత్సవ కమిటీ అధ్యక్షులు బెఖ్యం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రతిభ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో 14 15 తేదీలలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తోపాటు చుట్టుపక్కల పాఠశాల విద్యార్థులు కూడా పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు, మొదటిరోజు రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారని తెలిపారు. ఈ రెండు రోజులు సాగిన పిల్లల పండుగలు వివిధ విభాగాలలో నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందించినట్లు వారు తెలిపారు. వివిధ విభాగాలకు న్యాయాన్ని నేతలుగా పనిచేసిన వారికి స్కౌట్స్ అండ్ గైడ్స్, రెడ్ క్రాస్ ,కళాశాల విద్యార్థులకు జ్ఞాపికలను, ప్రశంస పత్రాలను అందించారు. ఈ బాలోత్సవంలో 70 పైగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, 4 వేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఇదే ప్రోత్సాహంతో ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. విజేతలకు జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కె ఎస్ రవికుమార్, మల్లిక ఆసుపత్రి చైర్మన్ మహేష్ కుమార్ , డాక్టర్ ఎగురు ఇందిరా, వీణ శివకుమార్, ప్రముఖ విద్యావేత్త జగపతిరావు బహుమతులను అందించారు.

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు



నవతెలంగాణ-గండీడ్

వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను శనివారం మండల కేంద్రంలో ప్రజాసంఘాలు సిఐటియు నాయకులు భీమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా జరిగిన మహోత్తర పోరాటమన్నారు. ఈ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందన్నారు. 2000 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షులు మహేందర్, శ్రీనివాస్ గౌడ్, కె అనిల్ కుమార్, వి దస్తయ్య, బీ మొగులయ్య పాల్గొన్నారు.

ఈనెల 21న ఆసారే ముబారక్ ల ప్రదర్శన

- మౌలానా మొహ్ సిన్ పాషాఖాద్రీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మిలాదున్నబీ వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఏడాది మాదిరిగా జిల్లా కేంద్రంలోని హెచ్ఎస్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 21న మహ్మద్ ప్రవక్త (సఅస) తన జీవితంలో వాడిన వస్తువులతోపాటు ఇతర అవులియల్లా, సాహిబిల వస్తువుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆలిండియా సున్ని ఉల్మా మషాయక్ బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మొహ్ సిన్ పాషా ఖాద్రీ వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మహ్మద్ ప్రవక్త (సఅస) మూయ ముబారక్, తబ్బి, కమ్లితోపాటు బీబీ ఫాతిమా (రజిఅల్ల అనుహు), హజ్రత్ అబూబకర్ సిద్దిఖ్, హజ్రత్ ఉమరే ఫారు ఖ్, హజ్రత్ ఉస్మానే ఘని, హజ్రత్ అలీ, హజ్రత్ ఇమామే హసన్, హజ్రత్ ఇమామే హుస్సేన్, హజ్రత్ గౌసే ఆజంలకు చెందిన 125 వస్తువులను ప్రదర్శనలో ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రజలు వీటిని తిలకించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీనివాస్ గౌడ్, అజ్మీర్ కు చెందిన సయ్యద్ గియాజుద్దీన్ మొయిని, తౌఖిర్ రజాఖాన్ (ఉత్తరప్రదేశ్), గులాం సందాని అలీఖాద్రీ, మౌలానా హాఫిజ్ మహ్మద్ అలీ ఖాద్రీ, మౌలానా అర్షద్ ఖాద్రీ తదితరులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో ఆలిండియా సున్ని ఉల్మా మషాయక్ బోర్డు చీఫ్ ప్యాట్రన్ సయ్యద్ అమీనుద్దీన్ ఖాద్రీ, సీనియర్ జర్నలిస్ట్ రఫిక్ పటేల్, మొయిజుద్దీన్ ఖాద్రీ, బాబర్ షేక్, నూరుల్ హసన్, అజహర్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

17న విశ్వకర్మ జయంతి

జడ్చర్ల : 17న విశ్వకర్మ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జడ్చర్ల మనుమయవిశ్వబ్రాహ్మణ సంఘం వారు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ విశ్వకర్మ భగవానుని జయంతిని పురస్కరించుకొని జడ్చర్ల పట్టణం లోని గంగాపూర్ రోడ్ బ్రహ్మంగారి గుడి దగ్గర ఆదివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఉంటాయన్నరు. ఉత్సవాలకు జడ్చర్ల పట్టణ మరియు గ్రామీణ ప్రాంత విశ్వబ్రాహ్మణ సోదరి, సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవాలను జయప్రదం చేయయాలని జడ్చర్ల మనుమయవిశ్వబ్రాహ్మణ సంఘం వారు కొరారు. ఈ కార్యక్రమంలో మనమయ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం,93 కులాల బీసీ సంఘం ప్రకాష్, మండల బీఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు వల్లూరు వీరేష్, గౌరవ అధ్యక్షుడు యిద్గాన్ పల్లి శ్రీను, వేణుగోపాల చారి, మరియు మల్లేష్,పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : కాంగ్రెస్

మిడ్జిల్ : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. శనివారం కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని అరెస్టు చేసిన వారిని వెంబడి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీ టీసీ సభ్యులు మహమ్మద్ గౌస్,వార్డ్ సభ్యులు ఉస్మాన్,కోట్ల పర్వతాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింహ,పెద్ద జంగయ్య,జంగయ్య మరియు యూత్ కాంగ్రెస్ అశోక్,హరి గౌడ్,నరేష్,ఆంజనేయులు, వడ్డే కృష్ణ,జహీర్ , లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావునీ అడ్డుకుంటారని నేపథ్యంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అక్రమంగా శనివారం మహమ్మదాబాద్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టు అయిన వారిలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, డిసిసి ఉపాధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, టిపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రాఘవేందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈ పవన్ కుమార్,ముకుంద, నాగయ్య,సాయి, తేజ రెడ్డి, వెంకటేష్, భరత్, విజయ్, సురేష్, మైబు, బాబా,హుషన్, అంజి తదితరులు ఉన్నారు.



వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

- తమిళనాడు రాష్ట్ర మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ అస్లాం
- కేసీఆర్ ఎన్ని కుట్రలు చేసిన విజయ వేదిక విజయం: జిఎంఆర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారమని తమిళనాడు రాష్ట్ర మైనార్టీ విభాగం అధ్యక్షులు మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జి మహమ్మద్ అస్లం అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్ రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ.. గత 2 రోజులుగా ఈ ప్రాంతంలో నేను ఇక్కడ పర్యటిస్తుంటే హోటల్, రెస్టారెంట్లు దగ్గర కాంగ్రెస్ పార్టీ గురించి ప్రజల్లో చర్చ జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నియంత పాలన ప్రజలను ముంచుతున్న పథకాలే ఆ పార్టీ ఓటమికి కారణమన్నారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా సిడబ్ల్యుసి సమావేశాలు యొక్క ప్రాధాన్యత తగ్గించేందుకు, కాంగ్రెస్ పార్టీ 5 గ్యారంటీ పథకాల ప్రకటన ప్రజలకు చేరకుండా అడ్డుకునేందుకు అధికార టీఆర్ఎస్ పార్టీ కుట్రలు పన్నుతుందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని టిఆర్ఎస్ పార్టీ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని తెలిపారు. కొల్లాపూర్‌లో జరిగే సభకు ప్రజలను బలవంతంగా తరలిస్తున్నారని వారు ఆగ్రామ్ వ్యక్తం చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 6 రిజర్వాయర్లు, మూడు రిజర్వాయర్లు పనులు మాత్రమే 60శాతం పూర్తయ్యాయని తెలిపారు. పనులు పూర్తి కాకుండా ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాల్లో కల్వకుర్తి ఎత్తిపోతల, కోయిల్ సాగర్, సంగం బండ, బీమా, నెట్టంపాడు ప్రాజెక్టులు కట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి ప్రజలకు త్రాగునీరు సాగునీరు అందిస్తామని తెలిపారు. కేసీఆర్ తెలంగాణలో ఎన్ని కుట్రలు చేసిన నేడు నేడు తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ విజయభేరి జరిగే తీరుతుందనిన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ పలుకులతో విజయం మాదే అని వారు అన్నారు. విజయభేరి సభకు ప్రజలు పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా 40 వేలమంది ఈ జిల్లాలోని నియోజకవర్గాల నుండి తరలివస్తున్నట్లు వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, ఐఎన్‌యూసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ మిడ్జిల్

తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వము అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ యువకులు ఎన్నో పోరాటాలు చేసిన ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం లేదని బీజీపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో యువకులతో కలిసి జాతీయ జెండాలు పట్టుకొని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎంఐఎం పార్టీ కి ప్రభుత్వం భయపడి తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా ఎందుకు నిర్వహిస్తలేరని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేవై రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి మండల అధ్యక్షులు లాలు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్ బిజెపి ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బండి భాస్కర్ బిజెపి నాయకులు మిడ్జిల్ బూత్ అధ్యక్షులు ,అంజి ,పట్నం జంగయ్య ,బీర్ల చంద్రశేఖర్, మరియు నాయకులు రాహుల్ నాయక్, నరేష్ , నాగరాజు నవీన్, శ్రీకాంత్ , నవీన్, చంటి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఇంటి ముట్టడి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని శనివారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్,సీఐటీయూ ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఇల్లును అన్న సాగర్ గ్రామంలోవందలాది మంది అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు వేణుగోపాల్ ,నిక్సన్ అంగన్వాడీ యూనియన్ నాయకులు జిల్లా కార్యదర్శి పుష్పలత, ప్రాజెక్టు అధ్యక్షురాలు లక్ష్మీ ,కళావతి, కవిత విజయలక్ష్మి మాట్లాడుతూ 11 వ తేదీ నుంచి అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, టీచర్లకు పది లక్షలు,హెల్పెర్సు 5 లక్షలు గ్రాడ్యుటి చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పెన్షన్ ఇవ్వాలని, అధికారుల వేధింపులు అరికట్టాలని, ఐసిడిఎస్ కు సంబంధం లేని పనులు చెప్పరాదని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వచ్చి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని నా పరిధిలో నేను ప్రభుత్వానికి విన్నవిస్తానని సావధానంగా సమస్యలు విని సమస్యల పరిష్కారం కొరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌస్య బేగం, వరలక్ష్మి, మణెమ్మ ,రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, కవితా సువర్ణ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై ఐసిడిఎస్ అధికారుల వేధింపులు ఆపాలి : సీఐటీయూ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

హక్కుల కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ఐసిడిఎస్ అధికారుల వేధింపులు ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, అంగన్వాడి వర్కర్స్ అండ్ వెల్ పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సరోజ, పుష్పలత ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో జరుగుతున్న అంగన్వాడీల సమ్మె శనివారం నాటికి ఏడో రోజుకు చేరిందని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఇంటి ముట్టడి, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి క్యాంప్ ఆఫీస్‌ను వందలాది మంది అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ముట్టడించారు. సమ్మె పైన ఐసిడిఎస్ అధికారులు తీవ్రమైన ఒత్తిడి వేధింపులకు సిబ్బందిపై పాల్పడు తున్నారని వారు అన్నారు. భూత్పూర్ మండల కేంద్రంలో 3 సెంటర్ల తాళాలు పగలగొట్టి దొంగల్లాగా ప్రభుత్వ వివరిస్తుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక సంఘ నాయకు రాలుగా చెప్పుకునే సౌదామిని నేడు జరుగుతున్న సమ్మెను విచ్ఛిన్ననికి పాల్పడడం, ప్రభుత్వ అండదండలతో టీచర్లను హేల్పేర్లను బెదిరించడం తగదని వారు హెచ్చరించారు.ఇప్పటికైనా వైఖరి మార్చుకొని సమ్మెలోకి రావాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సరోజా, పుష్పలత విజ్ఞప్తి చేశారు .

మిడ్జిల్ :అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వము ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి పర్మనెంట్ చేయాలని బీజీపీ మండల అధ్యక్షులు లాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం అంగన్వాడి టీచర్ల నిరవధిక సమ్మెకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. సీఐటీయూ మండల అధ్యక్షురాలు మైముదా మాట్లాడుతూ 65 సంవత్సరాలు పెంచాలని 10 విరమణ పొందిన అంగన్వాడి టీచర్లకు 10 లక్షలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బీజేవై రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, రాణి, ఇదమ్మా ,లలిత లీలావతి వెంకటమ్మ నర్మదా, శంకరమ్మ సైదమ్మ ,యాదమ్మ లావణ్య చిట్టెమ్మ ,కళావతి, సుక్కమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ పిలుపుమేరకు రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గ ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి సమస్యల వినతి పత్రం ఇవ్వాలని పిలుపులో భాగంగా జడ్చర్ల మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు చెర్లకోల లక్ష్మారెడ్డి గారి పీఏ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి టి.సత్తయ్య, భాగీ కృష్ణయ్య మాట్లాడుతూ జడ్చర్ల ఎమ్మెల్యే నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఆరు రోజుల నుండి సమ్మె చేస్తున్నారన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాష్ట్ర బీసీ సేన అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని వారికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రభావతి ,సరోజ, రాజ్యలక్ష్మి, మహేశ్వరి ,కవిత, జయమ్మ, మేఘమాల ,ఇందిరా ,అరుణ, మాణిక్యమ్మ ,ఎల్లమ్మ ,సరళ, సుధారాణి ,వనజ, సరోజా, లక్ష్మీ నర్సమ్మ ,లక్ష్మమ్మ పాల్గొన్నారు .

సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-గండీడ్

సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి శనివారం పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పిలుపుమేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్ ఆధ్వర్యంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, రాజ్ కుమార్ రెడ్డి,మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు వెళ్లారు.

రాజాపూర్ :మండల కేంద్రంలోని బదిలి తండా ,కొర్ర తండా గ్రామ పంచా యతీ నుంచి అధిక పంచాయతీ కార్యదర్శి,తదితరులు వెళ్లారు.

మిడ్జిల్ : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి జడ్చర్ల నియోజకవర్గానికి అన్ని గ్రామాలకు సాగునీరు అందించడానికి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఎంపీపీ సుదర్శన్ జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. శనివారం తహసీల్దార్ రాజు నాయక్ ఎంపీడీవో సాయి లక్ష్మి ఎంపీఓ అనురాధ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు, బాల్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, బంగారు, భీమ్ రాజు, నరసింహ, వెంకటయ్య ,సుకుమారు, రాంరెడ్డి, యాదయ్య చంద్రయ్య, వెంకటయ్య ,రవీందర్, సీఎం సభకు వెళ్లారు.



హన్వాడ : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కొల్లాపూర్ కు ఈ రోజు వస్తున్న సందర్భంగా మండలం నుండి భారీగా టిఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు . మండలంలో తహసీల్దార్ ధనుంజయ గౌడ్ పర్యవేక్షణ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. వారి వెంట మండల నాయకులు ఎంపీపీ బాలరాజ్ జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి ,నాయకులు కొండ లక్ష్మయ్య ,సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలానగర్ : పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి నార్లపూర్ (కొల్లాపూర్) కి బయలుదేరిన జడ్పీటీసి కళ్యాణి లక్ష్మణ్ నాయక్ గిరిజనులు, ప్రజా ప్రతినిధులు.సభను వీక్షించేందుకు తరలి వెళ్లారు. రాజాపూర్ మండలం నుంచి ఎంపీపీ సుశీల రమేష్ నాయక్,మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు వెళ్లారు.

' సీసీ రోడ్డు నాణ్యవంతంగా చేపట్టాలి '



నవతెలంగాణ మదనాపురం : సీసీ రోడ్ల పనులు నాణ్యవంతంగా చేపట్టాలని వైస్ ఎంపిపి యాదమ్మ గోపాల్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామ స్టేజి నుండి హరిజనవాడ కాలనీల వరకు చేపట్టిన సీసీ రోడ్ పనులను స్థానిక సర్పంచ్ శ్రావణి జమ్ములు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసులుతో కలిసి శనివారం పరిశీలించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు ఉండాలన్నారు. మరమ్మత్తులు తావివ్వొద్దని సూచించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

నేడు జాతీయ సమతా దినోత్సవం

నవతెలంగాణ వీపనగండ : జాతీయ సమతా దినోత్సవం సందర్భంగా తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ఎనిమిది గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు తాసిల్దార్ వరలక్ష్మి ఎంపీడీవో కతలప్ప శనివారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు మండల స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని వారు కోరారు.

ఘనంగా నాయీ బ్రాహ్మణ కులవత్తి దినోత్సవం



నవ తెలంగాణ అమరచింత : వనపర్తి జిల్లా అమరచింత నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16వ తేదీ ప్రపంచ నాయీ బ్రాహ్మణ కుల వత్తి దినోత్స వాన్ని స్థానిక బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండు కూడలిలో ర్యాలీ నిర్వహించారు. నాయీ బ్రాహ్మణ కులదేవులైన ధన్వంతరి మహర్షి, చరకుడు, త్యాగరాజస్వామి చిత్రపటాలకు సంఘం మండల, పట్టణ అధ్యక్షులు శివయ్య, అనిల్, పట్టణ ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారాయణ, రాఘవేంద్ర, గౌరవ అధ్యక్షులు భాస్కర్ కోశాదికారి బాలస్వామి పూర్వ ప్రధాన కార్యదర్శి %ూ%. సురేష్ సంఘ సభ్యులతో కలిసి పూలమాల వేసి కులవత్తి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు అయిన నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు అశ్విని రమేష్, కోశాదికారి విశ్వనాథం, సంఘం మండల గౌరవ అధ్యక్షులు నరసింహులుతో పాటు పలువురిని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సంఘం సభ్యులు దుర్గా ప్రసాద్, రవిచంద్ర, మహేష్, శివ, రఘు, సురేష్, చంద్రు, బాల్ కుమార్ , రవి ప్రకాష్ , కన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా

శాతర్ల భాస్కర్ నాయుడు నియామకం

నవ తెలంగాణ రేవల్లి : తెలంగాణ రాష్ట్ర యువజన అధికార ప్రతినిధిగా శాతర్ల భాస్కర్ నాయుడిని నియమిస్తూ రాష్ట్ర పిసిసి శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా నియామకం అందుకోవడం తనకు ఆనందంగా ఉందని శాతర్ల భాస్కర్ నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనను నమ్మి ఇచ్చిన ఈ భాద్యతను ప్రస్తుతం కన్నా 10 రెట్లు ఉత్సాహంతో, నీతి నిజాయితీతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ

నవ తెలంగాణ ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహబూబ్ నగర్‌కు చెందిన పర్యావరణ ప్రేమికులు శ్రీకాంత్‌చారి, అనిల్ చారి లక్ష మట్టి వినాయక విగ్రహాలను విక్రయించాలని సంకల్పించారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతూ వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆత్మకూరు వారు 150 మట్టి విగ్రహాలు వారితో కొనుగోలు చేసి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి, వనితా క్లబ్ సభ్యులు రాముని నీలేష్, రఘు, సూరంపల్లి రమేష్, శివరాజ్, నవీన్, వీణ ,అర్చన, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఐక్యతకు ప్రతిరూపం స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్

- ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వీరాంజనేయులు, వి.రాములు
- వనపర్తిలో ఘనంగా యూనియన్ 45వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

నవ తెలంగాణ వనపర్తి : ఐక్యతకు ప్రతిరూపం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అని ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక కార్యదర్శి కామ్రేడ్ వి.రాములు, రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వీరాంజనేయులు అన్నారు. వనపర్తి డిపో ఎదుట స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 45వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను శనివారం టిఎస్ ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో అధ్యక్షులు జె వి స్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జెండాను రాష్ట్ర వ్యవస్థాపక కార్యదర్శి వి రాములు ఎగరవేశారు. వీరాంజనేయులు, వి రాములు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు మాట్లాడుతూ ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ ఆవిర్భావ ఆవశ్యకత గురించి మాట్లాడుతూ ఆర్టీసీలో పని చేయుచున్న కార్మికుల మధ్య ఐక్యత లేకుండా ఉన్నటువంటి సందర్భంలో కార్మికులందరినీ యూనియన్లు ఐక్యతను తీసుకువచ్చిందన్నారు. అందుకోసం 1979 సెప్టెంబర్ 16 స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పడడం జరిగిందని అన్నారు. కార్మికుల శ్రేయస్సు కోసం ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావం తర్వాతనే ఐక్యతా పోరాటం నినాదంతో విజయాలు సాధించిందన్నారు. అలాగే ఎన్నో ఏండ్లుగా ఎన్నోపోరాల ద్వారా ఆర్టీసీ కార్మికులు కోరుకుంటున్నా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీన డిమాండును నెరవేర్చిన తెలియజేశారు. విలీనంతో పాటే పరిష్కరించాల్సిన సమస్యలున్నాయి. 2017, 2021 సంవత్సరాల రెండూ వేతన సవరణలు 2013లో జరిగిన వేతన సవరణ బకాయిలు 50 శాతం 5 యేళ్ల సమయంతో 8.5 వడ్డీతో కలిపి ఇవ్వడానికీ బాండురూపంలో ఇచ్చారన్నారు. ఇచ్చిన గడువు దాటి 3 యేళ్లు అయిందన్నారు. పదవీ విరమణ తర్వాత పెన్షన్ సౌకర్యం లేని ఆర్టీసీ కార్మికులకు సహాయంగా ఉంటుందనీ సిసిఎస్ ఎస్‌ఆర్‌బిఎస్ ఎస్‌బిటి, పిఎఫ్ సౌకర్యాలు కార్మికులు తమ సొంతంగా సంస్థతో సంబంధం లేకుండా నెలనెలా జమచేసుకోవడం జరిగేదన్నారు. కానీ సంవత్సరాలుగా వాటిలోని డబ్బులను వాడుకొని ఇప్పటికీ నెలనెలా రికవరీ డబ్బులను కూడా జమచేయడం లేదన్నారు. అలాగే కార్మికుల కష్టంతో నిర్మించుకున్నా తార్నాక ఆస్పత్రిని యదావిధిగా కార్మికులకే ఉంచాలని కార్మిక చట్టాలను మార్చాలని డిఎ, టిటి చెల్లించాలని డిమాండు చేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వనపర్తి డిపో కమిటీ వి రాములు, వీరాంజనేయులును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఏ కష్ణయ్య, రీజియన్ నాయకులు ఎండి ఖయ్యాం. డిపో నాయకులు ఏ.జీ.కష్ణ, నరసింహ, బి కష్ణయ్య, నారాయణ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాముడు, మహిళా కండక్టర్లు మెకానిక్‌లు ఇతర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



ఐక్యతతో బీఆర్ఎస్‌ను ఎదుర్కోవాలి

కాంగ్రెస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అబ్జర్వర్ మోహన్



నవ తెలంగాణ వనపర్తి : ఐక్యతతో బీఆర్ఎస్‌ను ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అబ్జర్వర్ మోహన్ సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ వి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ శాసనసభ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అబ్జర్వర్ మోహన్, కర్ణాటక పిసిసి సెక్రెటరీ వేణులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి జిల్లా నాయకులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ అబ్జర్వర్ పీవీ మోహన్, ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, కర్ణాటక పిసిసి సెక్రెటరీ వేణు ప్రసంగించారు. రేపు జరగబోయే విజయభేరి బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వనపర్తి జిల్లా నుండి హైదరాబాదులో జరిగే తుక్కుగూడ విజయభేరి బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజల్ని తరలించాలని సూచించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు అందరూ కలిసికట్టుగా ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదేశించారు. సోనియా గాంధీ తెలంగాణకు వస్తున్న సందర్భంగా సీఎం కేసీఆర్‌కు చెమటలు పడుతున్నాయని చిన్నారెడ్డి అన్నారు. ఈ బహిరంగ సభను విజయవంతంతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలి సత్య రెడ్డి, అజిత్ రావు, సత్యశీల రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మాజీ పట్టణ అధ్యక్షులు అడ్వకేట్ డి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

' పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి '

నవ తెలంగాణ వనపర్తి : పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనైనా ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ కొమ్ము చెన్నకేశవులు మహాజన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో చేపట్టి రిలే నిరాహార దీక్షలు శనివారానికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ కొమ్ము చెన్నకేశవులు మహాజన్ మాట్లాడారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ నాయకులు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. హైదరాబాద్ వస్తున్న అమిత్ షా ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టే తేదీని ప్రకటించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యుసిలో ఎస్సీ వర్గీకరణ మీద తీర్మానం చేయాలన్నారు. బీజేపీ ఈ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్దత కల్పించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.

'తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే కుట్ర'

నవ తెలంగాణ వనపర్తి : తెలంగాణ సాయుధ పోరాటం చరిత్రలో మహోజ్వల ఘట్టమని, పాలకులు వక్రీకరించే కుట్రలు చేస్తున్నారని , నాటి యోధుల స్ఫూర్తితో ప్రజల కోసం పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు పిలుపునిచ్చారు. వనపర్తి సిపిఐ కార్యాలయంలో తెలంగాణ పోరాట సంస్మరణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, బానిసత్వం నుంచి తెలంగాణ ప్రజల విముక్తి కోసం పోరాడారని కీర్తించారు.

కమ్యూనిస్టులతోనే సాయుధ రైతాంగ పోరాటాలు

సీపీఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎండీ. జబ్బార్



నవ తెలంగాణ వనపర్తి : వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటనికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని సీపీఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎండీ జబ్బార్ అన్నారు. పాన్గల్ మండలం తెల్లరాళ్లపల్లి గ్రామంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారోత్సవాలకు జబ్బార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10 నుంచి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని 17వ తారీఖు వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆనాడు జరిగిన రైతాంగ పోరాటంలో ఎర్రజెండా నాయకత్వంలో మొట్ట మొదటి అమరుడు దొడ్డి కొమురయ్య మొదలుకుని 4000 మంది అమరులయ్యారన్నారు. పుచ్చలపల్లి సుందరయ్యతో పాటు ఎందరో నాయకుల నాయకత్వంలో ఆనాడు ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసుకొని విస్నూర్ రామచంద్ర రెడ్డికి జన్నారెడ్డి ప్రతాప రెడ్డికి నైజాం నవాబ్‌కు వ్యతిరేకంగా నిలబడ్డారన్నారు. 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి 3,000 గ్రామ స్వరాజ్యాలు నిర్మించారన్నారు. అట్లాంటి చరిత్ర కలిగిన రైతంగా పోరాటం స్ఫూర్తి తీస్కొని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పుడున్న మతోన్మాద బీజేపీ నాయకులు చరిత్రకు వక్రభాష్యం చెబుతున్నారన్నారు. తెలంగాణ పోరాటంలో మేమున్నామంటూ గొప్పలు చెప్పుతువున్నారని, కులాలు, మతాల మధ్య మంటలు చెలరేపుతూ ప్రజల మధ్య చిచ్చుపెడుతూ అధికారంలోకి మళ్ళీ రావాలని ప్రయత్నిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు జమలయ్య, భీమయ్య, ఎల్లయ్య, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్



నవ తెలంగాణ వనపర్తి : అంగన్వాడీల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో శనివారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేసి వ్యవసాయ శాఖ మంత్రి ఎస్.నిరంజన్ రెడ్డి పర్సనల్ అసిస్టెంట్ పూర్ణ చంద్రారెడ్డికి అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పూర్ణ చంద్రారెడ్డి మాట్లాడుతూ మంత్రి ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పంపి అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎఫ్ మద్దతు

మర్రికుంట ధర్నా చౌక్‌లో ఆర్.టి.సి. ఎస్.డబ్లు. ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, సీనియర్ నాయకులు వి. రాములు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపి ప్రసంగించారు. ప్రభుత్వం చాలా నిరంకుశంగా, నియంతత్వంగా వ్యవహరించడం అన్యాయమ న్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి. నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి కవిత, ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి, ప్రాజెక్టు కార్యదర్శి సుమతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎ.కష్ణ, జె.వీ. స్వామి, నాగేష్, ఎ.జి.కష్ణ, కయ్యూం రమాదేవి ,విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, సావిత్రి, విజ్జు లతా, ఇందిర, విజయభారతి, విజయ, పద్మ సునంద పాల్గొన్నారు.

ప్రతిపక్షాలంటే సీఎం కేసీఆర్‌కు భయం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్



నవ తెలంగాణ వనపర్తి/ ఆత్మకూరు/అమరచింత : ప్రతిపక్ష నాయకులు పోలీస్ కస్టడీలో లేకపోతే ఈ రాష్ట్ర సీఎం కేసీఆర్ బయటికి రావడానికి భయపడుతున్నారని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటమి భయంతోనే సీఎం కేసీఆర్ ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయించారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. పురుషోత్తం యాదవ్‌ను వనపర్తిలో సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులును అరెస్టు చేసి, అనంతరం వదిలే శారు.

ఆత్మకూరు అమరచింత పట్టణాలలో వివిధ పార్టీ సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు చేశారు. ఆత్మకూరు పట్టణ ంలో ఎమ్మార్పీఎస్(మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) నాయకులను ఇన్స్పెక్టర్ నరేందఆర్ ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. కార్యక్రమంలో ఎంఆర్ పిఎ స్ నాయకులు అజ్జపాగ లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు కట్టెల మండి రాజు,మండల అధ్యక్షుడు మాసన్న , రేవల్లి శ్రీను, దండు రామకృష్ణ,బోరెల్లి రాము, తదితరులు ఉన్నారు.

అమరచింత పోలీస్ స్టేషన్‌లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నాయకులను ఎంత ఇబ్బందులకు గురిచేసిన కచ్చితంగా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అరెస్టైన వారిలో యువజన సంఘ నాయకులు శ్యాంకుమార్, ఎస్టీ సెల్ నాయకులు హనుమంతు నాయక్, నాగు నాయక్, తదితరులు ఉన్నారు.

నేడు చలోతుక్కుగూడ

నవతెలంగాణ వీపన గండ్ల : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో నిర్వహించే బహిరంగ సభ ను విజయవంతం చేయా లని మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల భీరయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సం బు, రవీందర్ రెడ్డి, వైయ స్ వెంకటయ్యలు శనివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ బహిరంగ సభ కు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధినేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ హాజరవు తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని కోరారు.

నవతెలంగాణ
3
నాగర్ కర్నూల్
ఆదివారం సెప్టెంబర్ 17, 2023 www.navatelangana.com

కాంగ్రెస్ లో చేరిక

నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో చేరికలు నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్లో చేరిన వారి వివరాలు ప్రకారం కొంగర మల్లేష్ , దార రాజేందర్, మామిళ్లపల్లి హరీష్, బాత్క అంజీ, నడిమింటి రమేష్ చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో అచ్చంపేట స్థానిక నాయకుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చింత మశన్న, కొండనాగుల గ్రామ అధ్యక్షులు బుచ్చయ్య, కొండనాగుల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి విష్ణు, కొండనాగుల సీనియర్ నాయకుడు ఇనాయత్ అలీ గారు మరియు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అంజీ మరియు కొండనాగుల యువ నాయకులు ఆంజీ గౌడ్ పాల్గొన్నారు.






బీర్ బాటిల్ పేలి వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలం కేంద్రంలో ఉన్న మద్యం గోదాంలో బీరు బాటిల్ పేలి ఓ వ్యక్తికి తీవ్ర గాయాల పాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. బీరు గోదాంలో లారీ నుండి బీరు కాటన్ లను అన్ లోడ్ చేస్తుండగా ఒక్కసారిగా బీరు బాటిల్ పేలడంతో హమాలి జోగు పరశురాములకు తీవ్ర గాయం కాగా రక్తస్రావం జరిగింది. వెంబడే తోటి హమాలీలు జడ్చర్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. ఈ సంఘటనపై సంబంధిత అధికారులు లిక్కర్ అండ్ బీర్ సప్లయర్స్ యాజమాన్యం తమను ఆదుకోవాని బాధితుడు కోరారు. తరచుగా బీర్ బాటిల్ పేలి ఒకరికి కాలు ఒకరికి చెయ్యి, కన్ను పోయిన సంఘటనలు గతంలో చోటు చేసుకున్నాయి.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు : వంశీకృష్ణ



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం పూర్యా తండా(పెనిమిళ్ళ) గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం పూర్యా తండా గ్రామానికి చెందిన 30 మంది బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలు, అవినీతి, అక్రమాలు, మోసపూరిత మాటలు,నచ్చక డాక్టర్ చిక్కుడు,వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగాయి. ఈ మేరకు వారికి కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. చేరిన వారిలో ధర్మ,తిరుపతి,వశారం,వెంకట్ రాం,యం రమేష్,యం పాండు, యం నగరాజ్,కె జెత్య,యం దాసు,కే విష్ణువర్ధన్ రెడ్డి,చంద్ర, వస్త్రం, ధర్మ, రాములు, వల్య,లక్ష్మణ్, శంకర్, సీతారాం, లక్కిరామ్,తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్ట,అనంత రెడ్డి, తాలుకా నాయకులు సీనియర్ న్యాయవాది రాజేందర్, స్థానిక నాయకులు విజేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల ఇంఛార్జి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం..

నవ తెలంగాణ -వెల్దండ

వెల్దండ మండలంలోని నగరగడ్డ తండాకు చెందిన రాత్లావత్ కేస్లీ భాయ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ దశరథ్ నాయక్ ద్వారా అందజేశారు . ఈ కార్యక్రమంలో దశరథ్, లాలు నాయక్, శంకర్ నాయక్, ఉమ్లా, కాళ్య, బక్షా నాయక్, లోకిలాల్, రమేష్, దేవీలాల్ తో పాటు తదితరులు ఉన్నారు.

చికిత్స నిమిత్తం 25వేల అర్థిక సహాయం..



నవతెలంగాణ - ఊరుకొండ

ఉర్కొండ మండలంలోని ఇప్పపాడ్ గ్రామానికి చెందిన ఏకుల కిషోర్ పెద్దాపూర్ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నాడు. శనివారం కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్ రెడ్డి కిషోర్ చికిత్స నిమిత్తం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా 25 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఊర్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, దుబ్బ మల్లేష్, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి దుబ్బ యాదయ్య, శ్రీనివాస్ గౌడ్, సల్వాజ్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి మహాసభను జయప్రదం చేయండి.

నవ తెలంగాణ - వంగూరు

నేడు జరగబోయే విజయభేరి మహాసభను జయప్రదం చేయాలని జెడ్పిటిసి కెవిన్ రెడ్డి తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ ప్రాంతంలో జరగనున్న విజయభేరి మహాసభకు ముఖ్యఅతిథిగా సోనియా గాంధీ రేవంత్ రెడ్డి మరికొందరు ప్రముఖులు హాజరవుతున్నారు కాబట్టి కాంగ్రెస్ మండల శ్రేణులు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొని విజయభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి



నవతెలంగాణ- కందనూలు

కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా జరుపుతున్న 5 రోజుల ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి బిల్లు ఆమోదింప చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బకరం శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పి జిల్లా కో-కన్వీనర్ కరిగల్ల దశరథం మాదిగలి డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలను సందర్శించిన ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బకరం శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పి జిల్లా కో కన్వీనర్ కరిగళ్ల దశరథం మాదిగ మాట్లాడుతూ...ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మీద పైసా భారం పడదని, ఆర్థిక భారం అసలే ఉండదని, అదనంగా రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం కూడా లేదని అన్నారు. బిజెపి 30 ఏళ్లుగా ఇచ్చిన హామీనే అమలు చేయమంటున్నాం గానీ, గొంతమ్మ కోరికలేమి కాదని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయడం ద్వారా ఏ కులానికి ఏ మతానికి నష్టం జరగదని అన్నారు. కనుక ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో మొదటి బిల్లుగా ఎస్సీ వర్గీకరణను ఆమోదించాలని డిమాండ్ చేశారు. సాక్షాతూ ప్రధానమంత్రి హామీ ఇచ్చిన ఇప్పటికీ వర్గీకరణ జరగకపోవడం బిజెపి నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. దేశంలో ఎవరు అడగని సమస్యలను పరిష్కారం చేస్తున్న బిజెపి మాదిగలు 30 ఏళ్లుగా కోరుతున్న ఎస్సీ వర్గీకరణను ఎందుకు పరిష్కారం చేయటం లేదని ప్రశ్నించారు. వర్గీకరణ చేయకపోతే దక్షిణ భారతదేశ వ్యాప్తంగా బిజెపి రాజకీయంగా భూస్థాపితం అవుతుందని హెచ్చరించారు.వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా కోకన్వీనర్ దశరథం మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు రాములు, కృష్ణయ్య, కే రాజు, రాములు, మల్లేష్, శ్రీకాంత్, మంగి ఉదయ్, మృగరాజు జనార్ధన్, గౌర గళ్ళ తరుణ్, గణేష్, సూరజ్, ఆనంద్, పవన్, మహేష్, శేఖర్, ప్రసాద్, మంగి చంటి, మంగి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కరువు

- మట్టి వినాయకుల తయారీలో నిర్లక్ష్యం
- వినాయక చవితి కి సిద్ధమవుతున్న గణపతులు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

రోజు రోజుకు దెబ్బ తింటున్న వాతావరణ సమతుల్యతను సరి చేసేందుకు ఏ ఒక్కరూ తమ వంతు సహకారం అందించడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ ప్రచారం చేస్తుంటారు. తప్ప అందుకు తగ్గ ప్రణాళికను రచించడం లేదని విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రతి ఏటా రసాయనిక రంగులు వినియోగిస్తూ గణపతులను సిద్ధం చేస్తున్నారు. నిమజ్జనంలో గణపతులను సమీపంలోని చెరువులలో కుంటల్లో నిమజ్జనం అయినా గణపతులు కరిగిపోతున్నాయా లేదా అనే వారి వారే పట్టించుకోవడంలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పర్యావరణానికి పెనుముప్పు

జిల్లాలో ప్లాస్టర్ ఆఫ్ పారిష్ తో పాటు ఇతర రసాయనాలు ఇనుము తదితర సామాగ్రిని వినియోగించి చేస్తున్న గణపతిలను సిద్ధం చేస్తున్నారు. రాజస్థాన్ ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో కళాకారులు వినాయక విగ్రహాల తయారీని వృత్తిగా చేసుకొని దాదాపు మూడు నెలల ముందుగానే విచ్చేసి ఖాళీ స్థలాలను అద్దెకు తీసుకొని విగ్రహాల తయారీకి సిద్ధమవుతున్నారు. వీరు వినియోగించే విష పదార్థాలతో అనేక రుగ్మతలు పట్టి పీడిస్తున్నాయి.



సిద్ధమవుతున్న గణపతి

జిల్లాలో వివిధ మండలాల్లో ఖాళీ స్థలాలు తీసుకుని గణపతి విగ్రహాలను వినాయక విగ్రహాల కోసం సిద్ధం చేస్తున్నారు. వినాయక విగ్రహ తయారీదారులతో రంగులు మంచివి కావు కదా అని ప్రశ్నిస్తే మేమేం చేయలేం ఆకర్షణీయంగా ఉంటేనే మండపదారులు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.

మట్టి విగ్రహాలపై ప్రచారం ఏది..?

అధికారులు ఇతర స్వచ్ఛంద సంస్థలు వినాయక చవితి పర్వదినానికి పది రోజుల ముందు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రచారం చేస్తారు కానీ మూడు నెలల ముందుగానే విగ్రహాల తయారీకి వచ్చిన వారికి అవగాహన కల్పించి వారితోనే మట్టి విగ్రహాలు తయారు చేస్తే ఎంతో మేలు జరిగేది.



అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- సీఎం రాకతో అక్రమ అరెస్టులు అమానుషం
- అంగన్వాడిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి చేయాలి
- అక్రమ అరెస్టులు చేయడం సరియైన పద్ధతి కాదు.



కొల్లాపూర్ : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్న సందర్భంగా అర్ధరాత్రి 12 గంటల సమయంలో కుల సంఘాల నాయకులను వివిధ పార్టీలకు చెందిన నాయకులను అరెస్టు చేసి కొల్లాపూర్ పోలీస్ స్టేషన్కు మాలల చైతన్య సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దెల రామదాసు తరలించారు.

కొల్లాపూర్ : సీఎం రాకతో అక్రమ అరెస్టులు అమానుషం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి. ఈశ్వర్ . శనివారం పెంట్లవెల్లి పట్టణంలో ముఖ్యమంత్రి కొల్లాపూర్ పర్యటన సందర్భంగా ముందస్తుగాఅరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అరెస్ట్ అయిన వారిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, రమాదేవి, సువర్ణ, గోవిందమ్మ, పద్మ, వెంకటమ్మ, నాగమణి, ఆశ వర్కర్స్ యూనియన్ సుకన్య, శారద, జ్యోతి, ప్రసన్న ఉన్నారు.

కొల్లాపూర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ కొల్లాపూర్ పర్యటన సందర్భంగా ముందస్తు అక్రమ అరెస్టులు చేశారు. అరెస్ట్ అయిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం శ్రీనివాసులు, కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివ వర్మ, పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి దశరథ నాయక్, సీపీఐ(ఎం) కొల్లాపూర్ టౌన్ కార్యదర్శి ఎండి సలీం ,ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ అరెస్టు చేసి అర్ధ రాత్రి నుండి అరెస్టులు చేసి కొల్లాపురం పోలీస్ స్టేషన్కు తరలించారు.

కొల్లాపూర్ : ఎక్కడికక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం పిరికిపంద చర్య. కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు. సీనియర్ పార్టీ కాంగ్రెస్ నేత లు రంగినేని జగదీశ్వరుడు మేకల రాము యాదవ్ తో పాటు పలువురిని అరెస్టు చేశారు. శనివారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కోడేరు మండల పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు.

అచ్చంపేట : తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో అంగన్వాడీల సమ్మె శనివారం నాటికి ఆరవ రోజుకు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సిగ్గు అన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ గత 20 రోజుల క్రితం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తామని, సమ్మెలోకి వెళ్ళొద్దని హామీ ఇచ్చారని కానీ ఆమె ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగులు ఈనెల 11వ తేదీ నుంచి విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నారని తెలిపారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి అంగన్వాడీ టీచర్లను బెదిరించడం, సెంటర్ల తాళాలు పగలగొట్టడం పనికిమాలిన పని మండిపడ్డారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి పార్వతమ్మ, భారతి, చంద్రకళ, అలివేల, బుషీర, ఆయాలు పార్వతమ్మ, జ్యోతి, బలుమూరు ప్రాజెక్టు నాయకురాళ్లు సృజన, భారతి తదితరులు పాల్గొన్నారు.



బల్మూరు : అంగన్వాడి సెంటర్ల పై జరుగుతున్న దాడులను ఆపాలని, అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ గుర్తించాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖదీర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న అంగన్వాడీల నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్స్ నాయకులు ఖదీర్, చంద్రమౌళి, నాగయ్య,దేవేందర్,తిమ్మయ, వసంత్ బాలరాజు,చందు,రవితదితరులు పాల్గొన్నారు.

వంగూరు : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కొల్లాపూర్ పర్యటన సందర్భంగా అర్ధరాత్రి నుండి పోలీసులు ఇళ్లల్లో నిద్రిస్తుండగా నిద్ర నుండి లేపి పోలీస్ స్టేషన్ కు తరలించడం సరైన పద్ధతి కాదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఏపీ మల్లయ్య, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరితోపాటు మరికొందరిని అక్రమంగా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు.

ఊరుకొండ : కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్ట్ లు చేసి ఉద్యమాలను ఆపలేరని మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. శనివారం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించడానికి విచ్చేస్తున్నటువంటి తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు కొల్లాపూర్ వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం పిలుపుమేరకు వారిని అడ్డుకుంటామని నేపథ్యంతో.. ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సరైంది కాదని వారు విమర్శించారు. తెలంగాణకు చేసిన ద్రోహం.. 1200 మంది ఆత్మ బలిదానాలతో ఏర్పడిన తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఈరోజు కేవలం కుటుంబ పాలన దొరల పాలన కే అంకితం అయిపోయిందని విమర్శించారు. 2019 మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలను తుంగలో తొక్కి ఇప్పుడు ఎలక్షన్ సమయంలో ఆ ప్రాజెక్టు ఈ ప్రాజెక్టు అని అసంపూర్తిగా ఉన్నటువంటి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించడం విడ్డూరంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలే గద్దె దించుతారని.. ఇలాంటి అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు ఖబర్దార్ కేసీఆర్ అన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఊరుకొండ మండల అధ్యక్షుడు కోమ్మకొని వెంకటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, టౌన్ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి దుబ్బ యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి ధారా రాజు, దయాకర్ ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : పాలమూరు అక్రమ అరెస్టులతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు అసంపూర్తి నిజాలను దాచలేరని మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు అన్నారు. శనివారం సీఎం కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ప్రారంభిస్తున్న సందర్భంగా మండల లోని పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను స్థానిక పోలీసులు ముందస్తు చేసి కోడేరు మండలం పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టు అయినవాళ్లు పెద్దకొత్తపల్లి స్థానిక సర్పంచ్ ఆదిర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, వెన్న చర్ల ఎంపిటిసి రవికుమార్, గంట్రావుపల్లి సర్పంచ్ చిన్నయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణరావు, దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ వి సత్యం, కొల్లాపూర్ తాలూకా మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాలపీరు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గులాం రసూల్, అదేవిధంగా కొల్లాపూర్, కోడేరు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులను, పలువురు కార్యకర్తలు ఉన్నారు.

కో డే రు. : మండలం లోని ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులతో పోరాటాలను ఆపలేరని వారు అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి కాకున్నా సీఎం కేసీఆర్ ప్రారంభించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని వారు పేర్కొన్నారు.

కల్వకుర్తి : సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు అంజనేయులు తో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలను పోలీసులు అర్ధరాత్రి బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించి ఇబ్బందులకు గురిచేయడాన్ని నిరసిస్తూ ప్రజాసంఘాల నాయకులు పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ అర్ధరాత్రి 12 గంటలకు పోలీసులు ఇంటికి వచ్చి సంతకం పెట్టి వెళ్ళిపో అని చెప్పి పోలీస్ స్టేషన్కు వెళ్లిన తర్వాత తెల్లవారరు స్టేషన్లోనే కూర్చోబెట్టారని మండిపడ్డారు. పోలీసులు ప్రజాసంఘాల నాయకుల పై దురుసుగా వ్యవహరించారని ఆయన అన్నారు. సమ్మె చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులను సైతం పోలీస్ స్టేషన్ కు తరలించారని ఆయన అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. ధర్నా కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు దుర్గాప్రసాద్, ఉన్నారు.



అంగన్వాడీల సమస్యలపై సీఎం స్పందించాలి

నవతెలంగాణ- కందనూలు

అంగన్వాడీలు నిరంతరం ప్రజల కోసం గ్రామీణ ప్రాంతాలలో గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లల కోసం పనిచేస్తున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. శనివారం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో పాత కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గుంపల్లి అశోక్ అంగన్వాడి జిల్లా నాయకురాలు వెంకటమ్మ అంజనమ్మ జయమ్మ యాదమ్మ విజయలక్ష్మి సుచిత్ర రజియా సువర్ణ కౌసల్య సుగుణ అనురాధ కృష్ణవేణి భాగ్యమ్మ అలివేల జయమ్మ. తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిరావధిక సమ్మెలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రోజుల నుంచి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని సమ్మె చేస్తా ఉంటే ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యం చేయడం సరైన ధోరణి కాదని ప్రభు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసులు హెచ్చరించారు. బల్మూరు మండల కేంద్రంలోని సమ్మె శిబిరంలో మాట్లాడుతూ... అంగన్వాడి టీచర్లు పోరాటం చేస్తుంటే ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేసి సెంటర్ల తాళాలను ధ్వంసం చేసి ఏమి తెలియనటువంటి గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న ఇతర రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అప్పజెప్పడం సరైనది కాదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శంకర్ నాయక్, అంగన్వాడి యూనియన్ నాయకులు జయప్రద భారతి, లీలావతి, సృజన, మంజుల, శాంతమ్మ, పద్మ పోచమ్మ భాగ్యమ్మ, స్వప్న వసంత ,భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు అనసూయ ప్రభుత్వాన్ని కోరారు. ఆమె శనివారం వంగూరు మండలంలోని మండల రెవెన్యూ తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఆరవ రోజు సమ్మె శిబిరం వద్ద మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులపై చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ



కార్యక్రమంలో సిఐటి యు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల కమిటీ సభ్యులు ఉమారాణి అరుణమ్మ గోవు సూర్య సత్యమ్మ మాధవి మమత లక్ష్మమ్మ వెంకటమ్మ నిర్మలమ్మ మంజుల పద్మ అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

బల్మూరు :అంగన్వాడి టీచర్లు ఆయాల,అనుమతి లేకుండా తాళాలు పడగొట్టిన అధికారులపై చర్యలు, తీసుకోనీ అరెస్టు చేయాలని బల్మూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అంగన్వాడీలు సిఐటియు కార్మిక సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈరోజు బలుమూరు మండల కేంద్రంలో ఆరవ రోజు నిరవధిక సమ్మె కొనసాగింది సమ్మెకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు హాజరై అంగన్వాడీల సమస్యల పట్ల మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు ఆరు రోజుల నుంచి సమ్మె చేస్తా ఉంటే సమస్య పరిష్కారం చేయకుండా సెంటర్ల తాళాలు పగలగొట్టి అంగన్వాడీ ఆయా టీచర్లను బెదిరించడం ప్రభుత్వానికి తగదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మల్లేష్ ,నాయకులు శంకర్ నాయక్, భారతి లీలావతి మంజుల శాంతమ్మ వసంత భాగ్యమ్మ శారద పద్మ పుష్పావతి జ్యోతి తదితరులు ఉన్నారు.

తిమ్మాజిపేట : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన 26,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తిమ్మాజిపేట మండల కేంద్రంలో శనివారం అంగన్వాడి వర్కర్లు నిరవధికసమ్మె 6వ రోజుకు నిర్వహించరు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అంగన్వాడి హెల్పర్లు పాల్గొన్నారు.

కోడేరు : అంగన్వాడీ వర్కర్ల కు న్యాయం చేయాలని అంగన్వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్ల కు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్లు రిటైర్మెంట్ సమయం లో టీచర్ల కు 10 లక్షలు, హెల్పర్ల కు 5 లక్షలు యివ్వాలన్నారు.

సీఎం సభకు తరలిన నాయకులు



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం అనంతరం కొల్లాపూర్ పట్టణంలోని పాలమూరు యూనివర్సిటీ ఆవరణలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు కల్వకుర్తి నియోజకవర్గం నలుమూలల నుంచి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఆర్టీసీ బస్సులో సీఎం సభకు తరలి వెళ్లారు. కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామం నుంచి రెండు బస్సులలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

-రోడ్డు మార్గాన వెళ్లిన సీఎం కేసీఆర్

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించేందుకు కొల్లాపూర్ నియోజక వర్గానికి సీఎం కేసీఆర్ రోడ్డు మార్గాన వెళ్లారు. ఆయన వెళ్లే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పహారా కాశారు. కల్వకుర్తి పట్టణంలో వ్యాపార సముదాయాలని పోలీసులు మూసి వేయించారు.

తాడూరు : తాడూరు మండల కేంద్రంలోని నార్లపల్లి సీఎం కేసీఆర్ సభకు బిఆర్ఎస్ శ్రేణులు బయల్దేరాయి నార్లపల్లి లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వన్ పంపులు ప్రారంభించడానికి సీఎం కేసీఆర్ వచ్చిన సందర్భంగా నార్ల పల్లి బయలుదేరారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు యారు రమేష్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలమూరులో సస్యశ్యామలం చేస్తా అన్న మాటలు నిలబెట్టుకున్నారని రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని అన్నారు కెసిఆర్ సంక్షేమ పథకాలే మళ్లీ బిఆర్ఎస్ ఎస్ ను కెసిఆర్ అనే సీఎంను చేస్తారని ఆశా ఆశ భావం వ్యక్తం ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులుగడ్డం మాసన్న లంచాల పర్వతాలు యారా ప్రసాద్ చింత సత్తి ఎర్రోళ్ల రాజు పరశురాములు తదితరులు పాల్గొన్నారు



సంతోషంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలి

ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ నారాయణపేట టౌన్ : ప్రజలంతా వినాయక చవితి ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు పోలీసులకు సహకరించాలని, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు వారి సూచనలు పాటించాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ మండలి నిర్వాహకులు పాటించవలసిన నియమాలు గణేష్ విగ్రహ ఏర్పాటు కోసం ప్రజల నుండి డబ్బులను బలవంతంగా వసూలు చేయరాదు. మండపాలు ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత వారితో అనుమతి తీసుకోవాలి. గణేష్ మండప్ల వద్ద సందర్భంలో మహిళల పై యువతులపై ఈవ్ టీజింగ్ జరుగకుండా చూడవలెను ప్రజలకు అసౌకర్యం కలుగకుండా డి.జె. డి.కె. మిక్సర్ల్ హై ఫిటీవీ హైపై సౌండ్‌సిస్టమ్ ఇన్స్‌- మెంటు విషయంలో చాలా జాగ్రతలు వహించాలని సూచించారు.

మట్టి వినాయకులను పూజించండి:అదనపు కలెక్టర్



నవ తెలంగాణ జోగులాంబ గద్వాల : గద్వాల పట్టణంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయం నందు పద్మశాలి యువత ఆధ్వర్యంలో మట్టి వినాయక పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు హాజరై మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే రసాయనిక పూతలతో చేసిన వినాయకులను వాడరాదని మట్టితో తయారు చేసిన వినాయకులను వాడితే బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువత తదితరులు పాల్గొన్నారు.

పీవోపీ విగ్రహాలు పర్యావరణానికి ముప్పు



నవ తెలంగాణ క్రిష్ణ : పీవోపీ విగ్రహలతో పర్యావరణ కాలుష్యానికి ముప్పు పొంచి ఉందని మట్టి గణపతి విగ్రహానికే మొగ్గు చూపాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రిష్ణ క్లస్టర్ జీహెచ్ఎం నిజాముద్దీన్ తెలిపారు. క్రిష్ణ మండలంలోని జిల్లాపరిషత్ పాఠశాల క్రిష్ణ విద్యార్థుల మట్టితో చేసిన విగ్రహాలను విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాలే పూజించడం శ్రేయస్కరమని శాస్త్రం చెప్తుందని ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహం చెరువు నదిలో నిమజ్జనం చేయడం ద్వారా నీరు కలుషితమై ఈ నీళ్ళు తాగిన పశువులు, మనుషులకు అనేక రోగాలు వచ్చాయని ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాన్ని పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి నాగరాజ్, రంగారావు, షాహీన్, విద్యార్థులు ఉన్నారు.

సైబర్ మోసాలపై జాగ్రత్త వహించాలి



నవ తెలంగాణ ఉట్కూర్ : నగరు రోజిత లావాని వీల పై సైబర్ మోసాలపై జాగ్రత్త వహించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రిఖిల్, క్యాషియర్ గోపీనాథ్ అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ చిన్న పొర్ల బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలో. ఆర్థిక అక్షరాస్యత ఎం.వి రూరల్ ఫౌండ్ ఆర్ ఆర్గనైజేషన్ కర్నూల్ కళాజాత వారిచే బ్యాంకు పథకాలపై బ్యాంకు స్కీమ్స్ పై క్రాప్ లోన్ పాడిపురీలోన్ హౌసింగ్ లోన్ ఎడ్యుకేషన్ లోన్ గోల్డ్ లోన్ ముఖ్యంగా సామాజిక భద్రత పథకాలు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన అటల్ పెన్షన్ యోజన అవగాహన కల్పించారు నగదురహిత లావాదేవీల పై సైబర్ మోసాలపై జాగ్రత్త వహించాలని ప్రజలకు అర్థమైనటువంటి రూపకంగా మాటల పాటల ద్వారా మ్యాజిక్ షో ద్వారా కళాజాత బృందం వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రిఖిల్, క్యాషియర్ గోపీనాథ్, బ్యాంకు మిత్ర గణేష్, కళాజాత బృందం సభ్యులు మెజీషియన్ ఎం తేజ కుమార్, డప్పు ప్లేయర్ కరుణాకర్ రైతులు మహిళలు గ్రామ ప్రజలు బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీకి జెడ్పీటీసీ రాజీనామా

నవతెలంగాణ ధన్వాడ : భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజీనామా విమల అంజనేయులు యాదవ్ బిజెపి పార్టీకి రాజీనామా చేశారు. ఎన్నో ఏళ్ళు గా బీజేపీ పార్టీలో కార్యకర్తగా ప్రజా ప్రతినిధి, గా భారతీయ జనతా



పార్టీ నాయకత్వంలో ఏ పని అప్పగించిన ఎక్కడ రాజీ పడకుండా కష్టాలు క న్నీళ్లు దిగమింగుకుంటూ పార్టీ ప్రతిష్ట కోసం కార్య కర్తలను కాపాడుకుంటూ ప్రస్థానం సాగించానని తెలిపారు. ప్రస్తుత పరిస్థి తుల్లో రాష్ట్ర రాజ కీయాల్లో మారుతున్న పరి మాణాలను అనుగు ణంగా ప్రజలకు సేవ చేసేందుకు బిఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు వారు ప్రకటించారు.

చట్టాలపై ప్రతి ఒక్క అవగాహన కలిగి ఉండాలి : న్యాయవాది నందు నామాజీ

నవ తెలంగాణ ఉట్కూర్ : చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది నందు నామాజీ అన్నారు. శనివారం మండల పరిధిలోని తిప్రాస్‌పల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు మాదకద్రవ్యాలు భూ సమస్యలు సైబర్ నేరాలు 100 బాలకార్మిక సమస్య పై అవగాహన అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగంలో ప్రతిఒక్కరికి సమాన హక్కులు కలిపించడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్ లలో కేసు లను రాజీ మార్గాల ద్వారా పరిష్కారం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను పాఠశాలకు పంపించాలని ఇంటి పనులు పూర్తి చేయడానికి పిల్లలను పెట్టుకోరాదన్నారు. ప్రజలు న్యాయం పొందడంలో న్యాయపరమైన రక్షణ చట్టపరమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ సుమంగళ నారాయణ న్యాయవాదులు నందు నామాజీ మహేష్ మోహన్ దత్తాత్రేయ అడ్వకేట్ లు మహిళా సంఘాలు ప్రతినిధులు పార లీగల్ వాలంటీర్ హ జమ్మ శారదా అన్నమ్మ రూపిక సుకన్య నర్సమ్మ సర్పంచులు సామాజిక కార్యకర్త నారాయణ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



నాడు కరువు కాటకాలకు నిలయం

నేడు పచ్చదనంగా మారిన పాలమూరు

నవ తెలంగాణ జోగులాంబ గద్వాల : పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు శనివారం సీఎం కేసీఆర్ నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ ప్రాజెక్టును సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తున్న కార్యక్రమానికి గద్వాల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మహిళలు భారీ ఎత్తున దాదాపు 150 బస్సులు, 100 కి పైగా కార్లు నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి కదలిన జనం.

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అన్ని రంగాలలో వెనుకబడింది. పాలమూరు జిల్లా మొత్తం విస్తీర్ణం 43.50 లక్షల ఎకరాలు ఉంటే అందులో వ్యవసాయ యోగ్యమైన భూమి దాదాపు 35 లక్షల ఎకరాలు అందులో సాగునీటి సౌకర్యం ఉన్న భూమి 4.6 లక్షల ఎకరాలు మాత్రమే ఉండేది అన్నారు.

ఉమ్మడి రాష్ట్ర పాలనలో సాగునీరు లేని కారణంగా పాలమూరు ప్రజలకు బతుకు దెరువు కోసం వలసలు వెళ్లే వాళ్లు అనేక రకాలుగా పాలమూరు జిల్లాను పాలకులు నిర్లక్ష్యం వహించడం వలన పాలమూరు జిల్లా ప్రజలు నీటి పారుదల సౌకర్యాలు లేక వెనుకబడి, వివక్షకు గురై



అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా ఎత్తిపోతల పథకాల ద్వారా మాత్రమే నీటి వసతి కల్పించడానికి ఆస్కారం ఉన్నది అని చెప్పి సీఎం కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తెలంగాణ జీవధార లాంటిది అని తాగునీరు, సాగునీరు అందించాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారు పాలనలోని రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక నాయకుడు రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా 24 గంటల కరెంటు, సాగునీరు, అందించడం. రైతుల అభివృద్ధి కోసం అహర్నిశలు అన్ని విధాలుగా ఆదుకుంటూ ఆదుకుంటూ ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూసే విధంగా దేశానికి అన్నం పెట్టే విధంగా తెలంగాణ రైతాంగం ఉన్నది ప్రపంచంలోని వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని పేర్కొన్నారు. మరోసారి సీఎం కేసీఆర్ను, తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అంకిత భావానికి దక్కిన గౌరవం

నిల్‌గుర్తి గ్రామ సర్పంచ్ యశోదమ్మ



నవ తెలంగాణ ఉట్కూర్ : ఉపాధ్యాయులు కృషి వృత్తి పట్ల వారికి ఉన్న అంకిత భావానికి దక్కిన అసలైన గుర్తింపు ఈ అవార్డు అని నిల్‌గుర్తి గ్రామ సర్పంచ్ యశోదమ్మ అన్నారు. మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామ ఎంపీ యుపీఎస్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ అవార్డ్ రావడంతో వారిని పాఠశాలలో ఉపాధ్యాయ, విద్యార్థి బృందం తరుపున ఘనంగా సన్మానం చేశారు. ప్రభుత్వం చేత జిల్లా ఉపాధ్యాయులుగా ఎంపికైన హిందీ భాష ఉపాధ్యాయురాలు సునీత, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కాబడిన అబ్దుల్ సలాం కి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి, ఉపాధ్యాయ బృందం వారు పాఠశాలకు, విద్యార్థులకు చేసిన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యశోదమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సునీత టీచర్, అబ్దుల్ సలాం వారు చేసిన కృషికి, వృత్తి పట్ల వారికి ఉన్న అంకిత భావానికి దక్కిన అసలైన గుర్తింపు ఈ అవార్డ్, అనుక్షణం విద్యార్థుల అభివృద్ధికై వారు చేసిన కృషికి నిదర్శనమే అన్నారు. అవార్డ్, ఉపాధ్యాయ జీవితంలో వారు ఇంతకంటే మరిన్ని గొప్ప అవార్డులు పొందాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎంసి చైర్మన్ మక్బుల్ ఖాన్,నర్సింహులు ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, అంజనేయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నాయకుల నిరాహార దీక్ష

గట్టు : మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని నిరాహారదీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ కి మద్దతు తెలిపిన కొమ్ముల ప్రవీణ్ రాజ్ తీన్మార్ మల్లన్న 7200 టీం తెలంగాణ నిర్మాణ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యక్షులుఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని బీజేపీ కొన్ని ఏళ్లుగా మాయమాటలు చెప్పి మాదిగలను మోసం చేసిందని తీన్మార్ మల్లన్న టీం కొమ్ముల ప్రవీణ్ రాజ్ ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ నెల 18 నుంచి 22 వరకు జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కొమ్ముల ప్రవీణ్ రాజ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు గట్టు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు గట్టు మండల్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష ఐదవ రోజు శనివారం కొనసాగింది. సాక్షాత్తు ప్రధానమంత్రి గత జూలై 8న వరంగల్‌లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికీ నెరవేర్చకపోవడం మాదిగలకు ద్రోహం చేయడమేనన్నారు. ఇన్నేళ్లు వర్గీకరణకు మద్దతు పలికి, అధికారం చేతుల్లోకి రాగానే పట్టించుకోకపోవడం బీజేపీ టిఆర్ఎస్ నీచ రాజకీయాలకు నిదర్శనమని ప్రవీణ్ మండిపడ్డారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టి, ఆమోదించాలని కోరుతూ పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి బిల్లును పాస్ చేయాలని కోరుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ఎస్సీ వర్గీకరణ చేయాలని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ కు మద్దతుగా తమ పార్టీ తీన్మార్ మల్లన్న 7200 టీం %%తెలంగాణ నిర్మాణ పార్టీ మద్దతును ప్రకటిస్తున్నామన్నారు. దేశంలోని పార్లమెంటు సభ్యులు అందరూ ఈ విషయంలో ఆలోచించి ఎస్సీ వర్గీకరణ ఏబీసిడి బిల్ పాస్ అయ్యేలా చూడాలని కొమ్ముల ప్రవీణ్ రాజ్ ఎంపీలను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ అయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని గతంలో



కేసీఆర్ వర్గీకరణ మా వల్లనే సాధ్యమని చెప్పారని ఆ మాట నిలబెట్టుకోవాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి వెంటనే ఏబీసిడి వర్గీకరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మునిరన్న, ఇమాన్యుల్, గట్టు మండల ఇన్చార్జ్ బండారి ఏసు, మాదిగ విద్యార్థి సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

నెలలు గడుస్తున్నా.. రోడ్డు వేయరా..?



దుమ్ము, దూళితో ప్రజల ఇక్కట్లు

నవ తెలంగాణ వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన రోడ్ల విస్తరణ పనులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు, అనారోగ్యాలకు గురవుతున్నారు. మూడు విడతలుగా పాలిటెక్నిక్ కళాశాల నుంచి రాజీవ్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. అయితే అంబేద్కర్ చౌరస్తా నుంచి రాజీవ్ చౌరస్తాలోని గ్రంథాలయం భవనం వరకు బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయి. రాజీవ్ చౌరస్తా నుంచి పాలిటెక్నిక్ ఐంగ్లా వరకు మట్టి, కంకర, బిడ్జి నిర్మాణం పనులు పూర్తయ్యాయి. ఫైనల్‌గా బీటీ వేయాల్సిన సమయంలో రోడ్డు పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగానే వదిలేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయి రెండు నెలలు కావస్తోంది. ఈ దారిలో కంకర, డస్టు వేసి వదిలేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా జిల్లా కేంద్రానికి వచ్చే రోగులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనదారులు కూడా ప్రయాణానికి కొంత అసౌకర్యానికి గురవుతున్నారు.

నామ మాత్రంగా పడుతున్న నీళ్లు

ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో కంకర, డస్టు పరిచిన ఈ రోడ్డుపై రోడ్డు నిర్మాణం చేపట్టే కాంట్రాక్టరు ఆధ్వర్యంలో నీళ్లు పోయాల్సి ఉంది. కాని నామమాత్రంగా నీళ్లు పడుతుండటంతో రోడ్డంతా దుమ్ము, ధూళి కమ్ముకుంటోంది. వాహనాల రాకపోకల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు సైతం అసౌకర్యానికి గురవుతున్నారు.

రోడ్డు వేయకుండా.. నీళ్లతోనే సరిపెడితారా..?



ఎన్నో నెలలుగా రాజీవ్ చౌక్‌లో రోడ్డు వెడల్పుకు దుకాణదారులు సహకరించారు. రోడ్డు నిర్మాణానికి పనులు చేపట్టారు. మట్టి దానిపై కంకర, డస్టు వేసి వదిలేశారు. ప్రతిరోజు నీళ్లు పట్టడమే తప్ప రోడ్డు వేయడం లేదు. అధికారులు, కాంట్రాక్టరుకు ఇంకా సమయం కావాలా..? అని ప్రశ్నించారు. ప్రయాణికులకు ఇబ్బందులు తొలగించేందుకు రోడ్డును త్వరగా వేయాలి.

– సతీష్ యాదవ్, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, వనపర్తి.



టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఆధ్వర్యంలో..

డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభం

గట్టు : మండల కేంద్రంలో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ బోధనలో ప్రావీణ్యం నేర్పుటకుగాను ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్ ను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగ్లె రంజిత్ కుమార్ ప్రారంభించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో టీచ్ ఫర్ చేంజ్ అనే సంస్థ సుమారు 30 ప్రైమరీ పాఠశాలలను దత్తత తీసుకుని మూడు, నాలుగు మరియు ఐదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీషులో ప్రావీణ్యం సాధించుటకు గాను డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు చేసి రూమ్ లో స్టడీ పర్సనెట్ ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా గొంగ్లె రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రీయ విద్యా రోజుల్లో పాఠశాలలు విద్యపరంగా అత్యంత వెనుకబాటుతనానికి గురైనటువంటి జోగులాంబ గద్వాల జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గట్టు సర్పంచ్ ధనలక్ష్మినడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చన్న,అంబ్రేలా సమన్వయకర్తలు నాగేష్ యాదవ్,గోసొంటి వీరేష్,గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు,ఉపాధ్యక్షుడు దయాకర్,కవి అవని శ్రీ నాయకులు లవన్న,వెంకట్ రాములు, విష్ణు,తిమ్మప్ప,లక్ష్మన్న ప్రేమ్ రాజ్,యేసు,భీమన్ గౌడ్,అంజి,దస్తగిరి గౌడ్, భూపతి తిరుపతి తిరుమలేష్,హనుమేష్, వరుప,తదితరులు పాల్గొన్నారు.

'ఆశలకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలి'

నవతెలంగాణ మాగనూర్ : మాగనూరు మండల కేంద్రంలో ఆశ వర్కర్స్ కు పారితోషికం కాదు కనీస వేతనం 18 వేల రూపాయలు ఫిక్స్ వేతనం ఇవ్వాలని ఆదేవిధంగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశలకు హెల్త్ కార్డు ఇవ్వాలని ప్రమాద బీమా 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్తింప చేయాలని ఆదేవిధంగా ,ఆశ కార్యకర్తలకు దసరా సంస్థాగాలకు 50వేల రూపాయలు ఇవ్వాలని, ఏఎన్ఎం జీ ఎన్ ఎమ్ పోస్టులకు ఆశలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, పారితోషికం లేని పనులను ఆశలతో చేయించకూడదని సిఐటియు జిల్లా కోశాధికారి పూజారి అంజనేయులు మాట్లాడడం జరిగింది. తదితర డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును ఇవ్వడం జరిగింది. ఈ సమస్యలను పరిష్కరించాలని యెడల ఈనెల 25 తారీకు నుండి నిరవధిక సమ్మెలో పాల్గొంటామని మాగనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్‌వైజర్ వెంకటేష్ గౌడ్ గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరమ్మ, వెంకటమ్మ, పద్మ, లక్ష్మి, శాంతమ్మ, అంజమ్మ, శివమ్మ, రత్నమ్మ, నర్సమ్మ, పద్మ, తదితరులు పాల్గొనలు.

ఈఎఫ్ఎల్ఎన్‌ను పాఠశాలల్లో అమలు చేయాలి

నవ తెలంగాణ ఉట్కూర్ : వెలుగు అభ్యాస మిత్ర 45 రోజులు కార్యక్రమం ముగిసిన వెంటనే ఈ ఎఫ్ ఎల్ ఎన్ ను ప్రతి పాఠశాలలో అమలు చేయాలని అర్హులు ఉపాధ్యాయులకు సూచించారు శనివారం మండల కేంద్రమైన ఉట్కూర్ లోని బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో ప్రారంభమైన ఎఫ్.ఎల్.ఎన్ సెకెండ్ శిక్షణ ప్రారంభమైన మౌలిక భాషా గణిత సామర్థ్యాల 2.0 శిక్షణ ఉపాధ్యాయుల రెండు రోజుల గణిత సంబంధ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది దీనికి గణిత రిసోర్స్ పర్సన్ లుగా కృష్ణ ప్రవీణ్ వ్యవహరించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గత సంవత్సరం జరిగినటువంటి మొదటి శిక్షణకు కొనసాగింపుగా ఈ శిక్షణ ఉంటుందని వెలుగు అభ్యాసమిత్ర 45 రోజులు కార్యక్రమం ముగిసిన వెంటనే ఈ ఎఫ్ ఎల్ ఎన్ ను ప్రతి పాఠశాలలో అమలు చేయాలని అర్హులు ఉపాధ్యాయులకు సూచించారు.

మండల ఎఫ్.ఎల్.ఎన్ కోర్స్ డైరెక్టర్ మండల విద్యాధికారి వెంకటయ్య మండల నోడల్ అఫీసర్ సురేష్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతి ఉపాధ్యాయుడికి ఈసారి విద్యార్థులకు నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న వర్క్ బుక్ గురించి, విద్యార్థులకు వర్క్ బుక్ ల వినియోగం పై , విద్యార్థి కనీస సామర్థ్యాల నుండి తరగతి సామర్థ్యాలను విద్యార్థుల చేరేలా పాఠ్యపుస్తకాల యొక్క సామర్థ్యాలపై రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన, సరళంగా చేస్తుందని దీన్ని ఉపయోగించి పీరియడ్ సమయాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. దీనికి పరిశీలకులుగా గ జిల్లా డిఆర్పీలు శ్రీకాంత్, రామచంద్ర హాజరయ్యారు.ఈ శిక్షణలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ గట్టు : జోగులాంబ జిల్లా కేంద్రంలోని ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాడు గట్టు మండలం, చాగదోణ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ ఒబుసుల గౌడ్, బోయ తిమ్మప్ప గ్రామంలోని బి ఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి జిల్లా పరిషత్ చైర్మన్ , సరిత తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ కాడువ కప్పి , కాంగ్రెస్ పార్టీకి ఆహ్వానించారు మీకు ఎప్పుడు తోడుంటామని హామీ ఇచ్చారు.

కెసిఆర్ సభ కోసం గ్రామాలకు బస్సులు

నవతెలంగాణ అలంపూర్ : కెసిఆర్ చేపట్టిన ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభకు ప్రజలను తరలించేందుకు గ్రామాలకు బస్సులు వచ్చాయని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం నిత్యం గ్రామాలకే బస్సులను ఎందుకు పంపడం లేదని బీఎస్పీ నియోజకవర్గ నాయకులు బోరవెల్లి మహేష్ ప్రశ్నించారు. శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు కేసురేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బోరవెల్లి మహేష్ మాట్లాడుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో పర్యటించామని, ఏ గ్రామానికి వెళ్లిన గ్రామానికి బస్సులు రావడం లేదని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం కొల్లాపూర్ లో ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి బస్సులను పంపి ఒక్కొక్కరికి 500 రూపాయలు, బీరు బాటిల్ ఇచ్చి బస్సుల ద్వారా సభకు తరలించారని ఆరోపించారు. ఏరోజు కూడా మన గ్రామానికి, పిల్లల చదువుల కోసం, వైద్యం బస్సులు పంపని బిఆర్ఎస్ ప్రభుత్వం వారి మీటింగ్ కి మాత్రం గ్రామాలకు ఆర్టీసీ బస్సులు పంపించిందని విమర్శించారు. ప్రతి గ్రామానికి బస్సులు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో బిఆర్ఎస్ ను ప్రజలు ఓడిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మండల అధ్యక్షులు సురేష్, మద్దిలేటి, నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

నర్వ : నర్వ మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గురించి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భగ్గుమన్నారు.మండల సర్వసభ్య సమావేశంలో ఉందె కోడ్ ఎంపీటీసీ నీరజ్, కల్వల ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి వివిధ సమస్యలపై ప్రశ్నిస్తే 70 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఏం పీకింది అనే పరుష పదజాలపు ఎమ్మెల్యే మాటలకు నిరసనగా శనివారం నర్వ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి,నర్వ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.అంటే ముందు గ్రామంలో నిరసన ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డి కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు శరన్ ,జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారులను కార్యకర్త లాగా వినియోగించుకోవడం ఏంటి...?

- అధికారులను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి.

నవ తెలంగాణ- వంగూరు

ప్రభుత్వ అధికారులను కార్యకర్తలారా వినియోగించుకోవడం సరైన పద్ధతి కాదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పండితు రావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వంగూరు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. అధికారులను పంచాయతీ కార్యదర్శులను ఫీల్డ్ అసిస్టెంట్లను ఎంపీడీవో తాహాసిల్దారులను ఇబ్బంది పెట్టి కార్యకర్తల వలె జనాలను ఎక్కువ రోగి చేసి తీసుకురావాలి అని ఆర్డర్ వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కార్యక్రమంలో జనార్ధన్ ఎల్లేటి జంగయ్య గాఫూర్ బద్య నాయక్ భీమయ్య జంగయ్య రవి తదితరులు ఉన్నారు.

పెచ్చులూడుతున్న పాఠశాలపై కప్పు, గోడలు

- భయాందోళనలో విద్యార్థులు

కొల్లాపూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(రాణి ఇంద్రాదేవి పాఠశాల) శిథిలావస్థకు చేరుకుని పైకప్పు పెచ్చులూడి కింద పడుతుంది. దీనికి తోడు తరగతి గదుల గోడలునెర్రెలు ఇచ్చి పెచ్చులు ఊడి పడుతున్నాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. కొల్లాపూర్‌ను పాలించిన సురభి సంస్థానాధీశులు 1930వ సంవత్సరంలో నిర్మించిన ఈ పురాతన భవనంలోనే అప్పటి నుండి పాఠశాలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం 210మంది విద్యార్థులు చదువుతున్నారు. భవనంపై ఏర్పాటు చేసిన రేకులు ఎక్కడికక్కడ గాలికి ఎగిరిపోయి, విరిగిపోతున్నాయి. తరగతి గదుల గోడలు పెచ్చులూడుతున్నాయి. తరగతి గదుల పైకప్పులు ఎప్పుడు కూలుతాయోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతూ దినదినం నూరేళ్ల గండంగా గడుపుతున్నారు. పాఠశాల భవనం మరమ్మతులకు 'మన ఊరు-మన బడి పథకం' కింద రూ.86 లక్షలు మంజూరైనా టెండర్ల ప్రక్రియ నేటికీ పూర్తవలేదు. పాఠశాల భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పోగొట్టుకున్న సెల్ఫోన్ వెలికితీత

నవ తెలంగాణ-రేవల్లి

గోపాల్ పేట్ మండలం ఆమడాలకుంట తాండాకు చెందిన భీమ్లా అనే వ్యక్తి, ఆగస్టు 19న తన సెల్ ఫోన్ను పోగొట్టుకోవడం జరిగింది. అయితే ఈ సెల్ ఫోన్ విలువ 21 వేల రూపాయలు ఉంటుందని, ఈ విషయాన్ని గోపాల్ పేట్ పోలీసు వారికి ఆగస్టు 24వ తారీఖున వివరించగా పోలీసు వారు, సాంకేతిక పర్జానం ఉపయోగించి, బాధితుడు భీమ్లా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను తనకి ఈరోజు వెతికి అప్పజెప్పడం జరిగింది. పోగొట్టుకున్న తన ఫోన్ తనకు తిరిగి రావడంతో, బాధితుడు ఎస్ఐ వెంకటేశ్వర్లు గారికి తన యొక్క ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశాడు.

మృతుని కుటుంబ సభ్యులను పరామర్శ

నవతెలంగాణ- ధరూర్

ధరూర్ మండల పరిధిలోని మర్లబీడ్ గ్రామానికి చెందిన హరిజన్ బెన్ సవరప్ప సతీమణి అలిసమ్మ మృతు చెందిన విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం మాజీ చెర్మాన్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి మృతదేహాన్నికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. .దహనం సంస్కరణలకు ఆర్థిక సహాయం చేశారు.వీరి వెంట గ్రామ మాజీ ఎంపీటీసీ .రోసన్న మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాల్ల సురేష్ రెడ్డి, గాల్ల రాముడు,10 వ వార్డ్ కన్సిలర్ యం ఉరుకుందు,, సి.రాముడు, జి.సుధాకర్, ఇసనగారి .పద్మ రెడ్డి,ఉపేటి వీరేశ్, రామ దేవుడు ,పేదింటి ఎసన్న ,పోహికటి సవారన్న, శేషు,చిన్న మోసన్న, గడ్డలా రాజు, తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని సాధించాలి

నవతెలంగాణ- ధరూర్

కేటి దొడ్డి మండలం, ఈర్లబండ గ్రామంలో అంబేడ్కర్ మీటింగ్ లో ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, బీఎస్పీ జిల్లా కార్యదర్శి మాచర్ల ప్రకాష్ జోగులాంబ గద్వాల జిల్లా, కేటి దొడ్డి మండలం ఈర్లబండ గ్రామంలోని డాక్టర్ బాబా సాహెబ్ మీటింగ్ లో లిమాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ దేశంలో అణిచివేయబడ్డ ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనారిటీల తలరాతలు మార్చారని , హక్కులు అవకాశాలు కల్పించి అందరికీ సమాన హక్కులు ప్రసాదించిన మహనీయుడని అన్నారు.అంబేడ్కర్ చూపిన దారిలో పోతే రాజ్యాధికారాన్ని సాధిస్తామని ఓటు హక్కు మనకు ఇచ్చి రాజులు కావలని కళలు కన్నరని ప్రతీ ఒక్కరు అంబెద్కర్ సిద్దాంతాలు, పాటించి వారు చూపిన దారిలో నడవాలని ఓటు ను అమ్ముకోకుండా మన ఓటు మనమే వేసుకోవాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ -ధరూర్

నాగర్ కర్నూల్ జిల్లాలో,పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మన ప్రియతమ ముఖ్య మంత్రి హాజరు కానున్నారు ఈ సందర్భంగా జరగబోయే బహిరంగ సభ కు ధరూర్ మండల పరిధిలోని ర్యాపంపాడు, మన్నపురం, గుడ్డెం దొడ్డి, చింతరేవుల, బురెడ్డి పల్లి, ఒబులోనిపల్లి, గ్రామాలకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తరలి వెళ్ళారుఈ సందర్భగా వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి గారు, ధరూర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు డి ఆర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ..పాలమూరు రంగారెడ్డి ఎత్తి ఎత్తి పోతల పథకం ఎన్నో ఎండ్ల చిరకాల వాంఛ పాలమూరు ఎత్తి పోతల అని ఆ ప్రాజెక్ట్ ను సాధించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని , ఎన్నో ఎండ్ల నుండి నేరెలు బారిన నెలలు జల కలను సంతరించుకున్నాయి అన్ని ప్రాంతాలకు సాగు నీరు అందించిన జల సాధకుడు అని మాట్లాడారుఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, మహబూబ్, బండ్ల విజయ్ రెడ్డి, దర్శెల్లి, ధరూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తం రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా సమన్వయ కర్త తిరుమల్ నాయుడు, రంగన్న , రాముడు, నర్సింహులు, మండల నాయకులు,కార్యకర్తలు నాయకులు,తదితరులు పాల్గొన్నారు

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి కొల్లాపూర్ లో జరిగే కెసిఆర్ భాగంగా టిఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులను అభిమానులను భారీ సంఖ్యలో తరలించారు. మండల కేంద్రం నుంచి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, మాజీ సర్పంచ్ చెక్కుల నరసింహ, ఎంపీటీసీ బి రేణుక నాగరాజు ఆధ్వర్యంలో వెన్న చర్ల గ్రామంలో మాజీ సర్పంచ్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో, మారేడుమాన్ దిన్నే గ్రామం నుంచి జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య ఆధ్వర్యంలో, చంద్రకల్ గ్రామం నుంచి మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, కాశన్న, రమేష్ ఆధ్వర్యంలో, ముష్టిపల్లి గ్రామంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ రావు ఆధ్వర్యంలో ఎంపీటీసీ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో, మరికల్ గ్రామంలో సర్పంచ్ కృష్ణవేణి రాములు ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి కొల్లాపూర్ జరిగే బహిరంగ సభకు తరలి వెళ్లారు.

క్రిష్ణా : పాలమూరు గంగారెడ్డి ఎత్తిపోతుల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి శనివారం మండల బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో బయలుదేరారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు నాగర్ కర్నూలు జిల్లా నార్లపూర్ వద్ద జరిగే సీఎం కేసీఆర్ తలపెట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రారంభోత్సవం మరియు బహిరంగ సభానికి ప్రభుత్వం కేటాయించిన బస్సులలో ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో మండలం నుండి బయలుదేరారు.

నర్వ: రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్ర శేఖర్ రావు లాంఛనంగా ప్రారంభించనున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం తోపాటు కొల్లాపూర్ లో నిర్వహించే భారీ భహిరంగ సభకు బి ఆర్ ఎస్ నర్వ మండల ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు ప్రత్యేక వాహనాల్లో భారీ గా బయలుదేరి వెళ్ళారు.రెండు మూడు గ్రామ పంచాయతీలు కలిసి ఒక్క ఆర్టీసి బస్సు లో భారీ సంఖ్యలో వెళ్ళారు. బయలుదేరిన వారిలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, మండల నాయకులు కిరణ్ ప్రకాశ్ రెడ్డి, వెంకటయ్య, టిఆర్ఎస్ రాయికోడు గ్రామ అధ్యక్షుడు ఎం నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ ఆయప్ప గౌడు, మైనార్టీ నాయకులు మన్సూర్ పాషా, జి అంజి, మేతరి గోపాల్ తో పాటు ఆయా గ్రామాల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

70 ఏండ్లలో తెలంగాణ గోస పట్టని గత ప్రభుత్వాలు

- తెలంగాణ నీటి వాటా తేల్చని విశ్వ గురువు మోడి.
- కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి పథకాలతో సువర్ణ అధ్యాయం.
- పేద విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్నం.
- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 20లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నం.
- కొల్లాపూర్ నియోజక వర్గ గ్రామపంచాయతీలకు 15లక్షలు.
- మహబూబ్ నగర్ జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు.



నవతెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచానికే గురువుగా ప్రచారం చేసుకుంటున్న ప్రధాని మోడీ నదులలో రావాల్సిన నీటి వాటా ఎందుకు తేల్చడం లేదు.సిగుషరముంటే తెలంగాణకు రావాల్సిన నీటివాటాను తక్షణమే తేల్చాలని, 70ఏండ్ల కాలంలో తెలంగాణ గోస పట్టని నాయకులు నీతి వాక్యాలు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత అత్యంత ప్రతిష్టా త్మకంగా చేపట్టిన కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలతో నేడు రాష్ట్రానికే సువర్ణఆధ్యాయమని ముఖ్య మంత్రి కేసీఆర్ అన్నారు.శనివారం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మొదటి పేజ్ పంపును ప్రారంభించారు. రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకోవడానికి ఈ జిల్లా నేతలే అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ వెనుకబాటు ను చూడలేక బచావత్ ట్రిబ్యునల్ న్యాయమూర్తులే జూరాల ప్రాజెక్టు ను ప్రతిపాదించినట్లు గుర్తు చేశారు.సమైఖ్య రాష్ట్రంలో సమగ్ర అభివద్ధి జరిగితే జూరాల పూర్తి కావడానికి సుదీర్ఘ కాలం ఎందుకు పట్టిందని ప్రశ్నించారు.తెలంగాణ ఉద్యమం సమయంలో అలంపూర్ నుంచి ఆర్డీఎస్ వరకు పాదయాత్ర చేశామన్నారు.ఆర్డీఎస్ భూములను పగులగొట్టి న బైరెడ్డి రాజశేఖరరెడ్డికి సవాల్ విసురుతూ మరొక సారి ఆర్డీఎస్ దగ్గరకు వస్తే సుంకేసులను బాంబులతో ధ్వంసం చేస్తామని హెచ్చరించడంతో తోక ముడుచడం జరిగిందని అన్నారు.పాలమూరు రంగారెడ్డి నిర్మాణం ధశలో కింద ఉన్న నీళ్ళు పైకి ఎలా వస్తాయని హేళన చేసిన నోళ్ళు మూత పడేలా చేశామని అన్నారు.కాలువలు తవ్వి పంపులు బిగించి రంగారెడ్డి వికారాబాద్ నల్లగొండ జిల్లాలకు తాగునీరు సాగునీరు అందిస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ఒక విజన్ తో ముందుకు వెళ్తుందని అన్నారు.ఉచిత విద్యుత్,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ,రైతు బంధు,రైతు ఋణమాఫీ వంటి చారిత్రాత్మక పథకాలను అమలు చేసి ప్రపంచమంతా నివ్వెర పోయోలా చేశామన్నారు.70ఏండ్లల్లో ఒక మెడికల్ కాలేజీ కూడా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు రాలేదని బీఆర్ఎస్ ఏలుబడిలో ఎనిమిది ఏండ్లలోనే ఐదు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కే దక్కుతుందన్నారు.ఏటా పదివేల మంది డాక్టర్లను తయారు చేసి ఆరోగ్య తెలంగాణ దిశగా పయనిస్తున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అభివద్ధిలోనే కాదు జిడిపిలోను దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని అన్నారు.మిషన్ కాకతీయ లో బాగంగా చెరువులను రిజర్వాయర్లను పూర్తి చేసి మత్స్య సంపద ను పెంచడం ద్వారా నీలి విప్లవం సష్టిస్తున్నామన్నారు. రిజర్వాయర్లలో చేపల పెంపకానికి పూర్తిగా ముదిరాజులకే పూర్తిగా హక్కు ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రులు నిరంజన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, జిల్లా జడ్పీ చైర్మన్ శాంతకుమారి ఎంపీ రాములు మంత్రి మల్లారెడ్డి మన్నే శ్రీనివాస్ రెడ్డి ,ఎంపీ కేశవరావు,ఎంఎల్ సి గోరటి వెంకన్న, కసిరెడ్డి నారాయణ రెడ్డి, చీఫ్ విప్ గువ్వల బాలరాజు,బాల్కాసుమన్ , లక్ష్మారెడ్డి,మర్రి జనార్ధన్ రెడ్డి, జైపాల్ యాదవ్,ఆల వెంకటేశ్వర్ రెడ్డి,గోళీ శ్రీనివాస్ రెడ్డి,అబ్రహం, రాజేందర్ రెడ్డి,బండ్ల కష్ణమోహన్ రెడ్డి, సిఎస్ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.ఈ బహిరంగ సభ కొల్లాపూర్ ఎంఎల్ఏ బీరం హర్షవర్ధన్ రెడ్డి ఉన్నారు.





పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు శనివారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా మధ్యాహ్నం నార్లపూర్ వద్ద ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం వద్ద కంప్యూటర్ ద్వారా స్విచ్ ఆన్ చేసి అనంతరం ఇంటెక్ వద్ద కృష్ణా జలాలు సందర్శించి పూజలు నిర్వహించి పూలు వేశారు. కళాశాలలో కృష్ణ జలాలకు పూజలు నిర్వహించారు అనంతరం సింగోటమ్ చౌరస్తా బొంగరాల మిట్ట వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వచ్చిన ప్రజలు అందరికీ ముఖ్యమంత్రి ద్వారా ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యాలను భారీ ఎల్. ఈ.డి స్క్రీన్ ల ద్వారా బహిరంగ సభలో అందరికి కనిపించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సభకు కొల్లాపూర్ తో పాటు ఉమ్మడి జిల్లా నియోజకవర్గాల్లోని మహిళలు యువకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు డప్పు చప్పట్లతో బైక్ ర్యాలీలతో పెద్ద ఎత్తున సభకు చేరుకున్నారు సభలో మహిళలు రైతులు యువకులు కేరింతలు కొట్టారు.










తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం..

- పోరాటయోధులకు జోహార్..!
- ప్రజల పోరాటానికి మతం బురద..?!
- చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరు

' నాడు తెలంగాణ సాయుధ రైతాంగ ప్రజా పోరాటం ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నది. నేడు నాటి పోరాటాన్ని కాస్త విముక్తి ,విద్రోహం, విమోచన అంటూ ఎవరికి తోచిన విధంగా వారు ఆయా రాజకీయ పార్టీల ప్రచారం కోసం చేసుకోవడం స్వార్థ రాజకీయాలకు ఉదాహరణగా చెప్పవచ్చు. ముస్లింల నుండి విముక్తి పొందామని హిందువులు భావిస్తుండగా.. పోరాటం విరమించడం ద్వారా విద్రోహం జరిగిందని మరికొందరు, బంధనాల నుండి విముక్తి పొందామని కొందరు వాదించడంలో ఎంతవరకు నిజమో చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.' సెప్టెంబర్ 17 సందర్భంగా బల్మూరు నవ తెలంగాణ కథనం.

నవతెలంగాణ -బల్మూరు

1946 సెప్టెంబరు 11 నుండి 1951 అక్టోబర్ 21 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి కసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అంటూ ప్రారంభమైందని చరిత్రకారులు చెబుతున్నారు. ఆ పోరాట యోధులకు ఈ సందర్భంగా జోహార్లు అంటూ మండలంలోని పలువురు విద్యావంతులు యువకులు నాయకులు తెలుపుతున్నారు. సాయుధ రైతాంగ పోరాటం ఐదు సంవత్సరాల ఒక నెలపాటు జరిగిందని ఇంతటి మహెూన్నతమైన పోరాటానికి తెలంగాణ యువత ప్రజానికం ముక్త కంఠంతో జోహార్లు అర్పించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సాయుధ పోరాటం ముగిసిన 1951 అక్టోబర్ 21 న ప్రస్తుత బిజెపి పార్టీ జన సంఘం పేరుతో ఆవిర్భవించింది. అనగా తెలంగాణ సాయుధ పోరాటంతో ఈ జన సంఘం పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పలువురు విశ్లేషకులు చారిత్రకంగా తెలియజేస్తున్నారు. అలాగే 1925





సెప్టెంబర్ 25న ఏర్పడిన ఆర్ఎస్ఎస్ కూడా పోరాటంతో ఎలాంటి సంబంధం లేదని చారిత్రక నిపుణులు తెలుపుతున్నారు. అలాంటి బిజెపి ఆర్ఎస్ఎస్ లాంటి పార్టీల వారు నేడు విముక్తి ఉత్సవాలు జరుపుతామంటూ ప్రకటించడం పట్ల ప్రజల పోరాటానికి మతం బురద జల్లేందుకు కుటిల యత్నం చేయడమేనని అంటున్నారు. రాజకీయ లబ్ధి కోసమే మహెూన్నతమైన ప్రజా పోరాటాన్ని మతం రంగు పులిమేందుకు ప్రయత్నించడం సభ కాదని మండలంలోని ఆయా గ్రామాల యువకులు అభిప్రాయపడుతున్నారు.

1946 సెప్టెంబర్ 11న సాయుధ పోరాట పిలుపు సమయంలో హిందూ ముస్లిం దళిత గిరిజన వెనుకబడిన రైతులు కలిసి జమిందార్లకు నిజాం కు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారు. ఈ సమయంలోనే 11 నెలలకే భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. అయినప్పటికీ నిజాం ప్రాంతానికి మాత్రం స్వాతంత్రం రాలేదు. స్వాతంత్ర్యం అనంతరం కూడా 13 నెలల పాటు నిజాం సైన్యంతో పోరాడవలసి వచ్చిందని చారిత్రక విషయం. ఈ పోరాటంలో 1500 మంది మరణించారు. 1948 సెప్టెంబర్ 13న అప్పటి ప్రభుత్వం నిజాం పై సైన్య బలం ప్రయోగించడంతో నిజం లొంగిపోవడం జరిగింది. సెప్టెంబర్ 17న జాతీయ పతాకం ఆవిష్కరణ జరిగింది. 1950 జనవరి 206 వరకు సాయిధ పోరాటం ద్వారా ప్రజలు ఆక్రమించిన పది లక్షల ఎకరాల భూమికి రక్షిత కౌలు చట్టం తేవడంతో 1951 అక్టోబర్ 21న సాయుధ పోరాటం ముగిసిందని కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది.చారిత్రక సత్యమని అంటున్నారు. సుదీర్ఘకాలం పోరాటం చేసినవారిలో ఎంతోమంది ఉన్నారని అన్ని కులాల వారు ఒకే వేదిక పైకి వచ్చి పోరాటం చేసి విజయం సాధించారని అంటున్నారు. ఈ పోరాటం ఒక కులం మతం ఓటమి , మరో కులం మతం గెలుపు అనేది లేదు. ప్రజా వర్గ పోరాటానికి మతం రంగు పులిమి అపవిత్రం చేసే ప్రయత్నాలను ఖండించాలని పోరాటం ఫలితంగా నైజం ప్రజల కోరిక మేరకు భారతదేశంలో విలీనమైందని అంటున్నారు. జాతీయ కాంగ్రెస్ కూడా నైజాం ప్రభుత్వం కొనసాగడానికి అనుకూలంగా ఉన్నట్లు చరిత్ర చెబుతున్నదని సుసిక్తులైన సైన్యాలతో జరిగిన పోరాటంలో ప్రజలు చేసిన పోరాటం మహత్తరమైందని నాటి పోరాట నాయకులు తమ భూములను పేదలకు పంచి నాయకత్వం వహించారని ఇలాంటి పోరాటాన్ని వక్రీకరించడం ద్వారా బిజెపి తన కుటిలో బుద్ధిని చాటుకోవడం సమంజసం కాదని భారత దేశ చరిత్రనే మార్చాలని చేసే ప్రయత్నం ఎంతవరకు మంచిది కాదని అభిప్రాయపడుతున్నారు.